తెలంగాణ
# తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :03, సంచిక :30 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, శుక్రవారం జులై 25, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

## దేశానికి దిశ చూపేలా
# తెలంగాణ కులగణన

- రాహుల్ హామీ మేరకు పకడ్బందీగా సర్వే
- రాహుల్ డిమాండ్‌తో దిగొచ్చిన కేంద్రం
- జనగణనతో పాటు కులగణనకు సర్కార్ నిర్ణయం
- బిసికోటా ఆమోదించేలా కేంద్రంపై పోరాటం
- మీరు పార్లమెంట్‌లో ..జంతర్‌మంతర్ వద్దమా పోరాటం
- తెలంగాణ కులగణనపై సిఎం రేవంత్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- మోడీ ఒరిజినల్‌లో బీసి కాదు...
- కన్వర్టెడ్ అంటూ రేవంత్ సంచలన వ్యాఖ్యలు




**న్యూఢిల్లీ,జూలై24(తెలుగు వెలుగు):** స్వాతంత్య్రం వచ్చిన తర్వాత దేశంలో ఇప్పటివరకు కులగణన జరగలేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాహుల్ లక్ష్యం మేరకు తెలంగాణలో సమగ్ర కులగణనను చేపట్టామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రకటించారని గుర్తుచేశారు. రాహుల్ ఒత్తిడితోనేకేంద్రం దిగివచ్చిన జనగణనతో పాటు, కులగణనకు అంగీకరించిందని అన్నారు. రాహుల్ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వే చేసిందని చెప్పారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వేపై దిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ ఎంపీలు, నేతలకు సీఎం రేవంత్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. తెలంగాణలో కులగణన సర్వే పక్రియను 2024లో మేం ప్రారంభించాం. తెలంగాణలో సామాజిక, ఆర్థిక, కుల, రాజకీయ సర్వే సమగ్రంగా మిగతాది 2లో...


2లో

## భారత్-బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

## కులగణన సర్వే నిర్వహించడం అంత తేలిక కాదు

- తెలంగాణలో రేవంత్ అంచనాలకు మించి రాణించారు
- సర్వేపై ఇచ్చిన ప్రజెంటేషన్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్



**న్యూఢిల్లీ,జూలై24(తెలుగు వెలుగు):** కులగణన సర్వే నిర్వహించడం అంత తేలిక కాదని తెలంగాణలో రేవంత్ రెడ్డి విజయవంతంగా కులగణన చేపట్టారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు అంచనాలకు మించి రాణించారని ప్రశంసించారు. దేశంలో సామాజిక న్యాయానికి ఇదో మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వేపై ఢిల్లీలో ప్రజెంటేషన్ నిర్వహించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుటుంబ సర్వేపై ఇచ్చిన ప్రజెంటేషన్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఒబిసి రిజర్వేషన్ల వ్యవహారం, రాష్ట్రం ఆమోదించి పంపించిన బిల్లుపై ఈ సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఆఫీసు రూముల్లో కూర్చొని కులగణన చేస్తే మంచి ఫలితాలు రావు. తెలంగాణ కులగణనలో దాదాపు 56 ప్రశ్నలు అడిగారు. దేశంలో నిర్వహించే కులగణనకు ఇది మార్గదర్శిగా నిలుస్తుంది. సరైన డేటా చేతిలో ఉంటేనే ఏదైనా చేయగలం. ఇప్పుడు తెలంగాణ చేతిలో సరైన డేటా ఉంది. వీధిస్థాయి వరకూ డేటా ఇప్పుడు సిద్ధంగా ఉంది. ఇండియాలో తెలంగాణకు మిగతా2లో...

## తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం
# 2.0 ఉద్యమం

- దేశానికి ఆదర్శంగా తెలంగాణ ఆర్థిక, సామాజిక సర్వే
- రాష్ట్రపతి అనుమతి కోసం ఎదురు చూస్తున్న బిసి బిల్లు
- రాహుల్ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం పోరాటం
- రాహుల్, ఖర్గేలతో సిఎం, భట్టి తదితరుల భేటీ
- ఎక్స్ వేదికగా వివరాలు వెల్లడించిన మల్లి కార్జున ఖర్గే



**న్యూఢిల్లీ,జూలై24(తెలుగు వెలుగు):** తెలంగాణలో శాస్త్రీయంగా నిర్వహించిన సామాజిక, ఆర్థిక సర్వే దేశానికి ఆదర్శం కావాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఉద్ఘాటించారు. తెలంగాణ సర్వే ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యాసంస్థల్లో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సిఫారసు చేస్తోందని తెలిపారు. బీసీ బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తోందని వెల్లడించారు. ఈ చారిత్రాత్మక ప్రయత్నంలో కృషి చేసిన విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి నేతృత్వంలోని బృందానికి మల్లికార్జున ఖర్గే కృతజ్ఞతలు మిగతా2లో...

## భారత టెక్కీలను దూరం పెట్టండి



2లో




## బండి సంజయ్, ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు నాన్‌బెయిలబుల్ వారెంట్

**హైదరాబాద్,24(తెలుగు వెలుగు):**కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టు నాన్‌బెయిలబుల్ వారంట్ మిగతా2లో...

## సాగర్ కుడికాల్వ నుంచి ఎపికి నీరు విడుదల

- అనుమతులు లేకుండా నీటి విడుదలపై అభ్యంతరం
- కెఆర్ఎంబికి ఫిర్యాదు చేసిన తెలంగాణ


2లో



## కెటిఆర్‌కు సిఎం జన్మదిన శుభాకాంక్షలు

- ఎక్స్ వేదికగా రేవంత్, కవితల విషెస్
- తెలంగాణ భవన్‌లో కేక్ కట్ చేసిన కెటిఆర్

**హైదరాబాద్,జూలై24(తెలుగు వెలుగు):** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని కోరారు. భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈమేరకు మిగతా2లో...

## 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా
# తెలంగాణ

- దేశ జీడీపీలో 5 శాతానికి పైగా తెలంగాణ వాటా
- ఇదే లక్ష్యంతో ముందుకు వెళుతున్నప్రభుత్వం
- ఈ లక్ష్యసాధనలో పెట్టుబడులు పెట్టండి
- ఇన్వెస్టోపియా గ్లోబల్' సమ్మిట్‌లో ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్,జూలై24(తెలుగు వెలుగు):** తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చి దిద్దాలనేదే మా ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఈ లక్ష్య సాధనలో పాలుపంచుకోవాలని యూఏఈ పారిశ్రామికవేత్తలను శ్రీధర్ బాబు కోరారు. గురువారం హెచ్‌ఐసీసీలో యూఏఈ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించిన ఇన్వెస్టోపియా గ్లోబల్' సమ్మిట్‌లోమాట్లాడారు. అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సును ఆయన లాంఛనంగా ప్రారంభించారు. 'భౌగోళికంగా చిన్నదైనా, ఆశయాలు, ఆచరణలో మాత్రం తెలంగాణ చాలా పెద్దది. స్వల్ప కాలంలోనే ఫీనిక్స్ పక్షిలా ఎదిగి ఇతర రాష్ట్రాలకు అభివృద్ధి, సంక్షేమంలో ఆదర్శంగా నిలిచింది. 2024-25లో జీఎస్‌డీపీలో 8.2 శాతం వృద్ధి నమోదైంది. ఇది జాతీయ సగటు-(7.6శాతం) కంటే ఎక్కువ. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతానికి పైగా ఉంది అందుకే తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 టిలియన్ డాలర్లకు చేర్చడమే ప్రభుత్వ సంకల్పమని శ్రీధర్‌బాబు అన్నారు.రాష్ట్రంలో డ్రై పోర్టులు, మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులు, పారిశ్రామిక కారిడార్ల విస్తరణకు ప్రణాళికలు రూపొందించాం. నెట్-జీరో పారిశ్రామిక పార్కులు, ఈవీ జోన్లు, గ్రీన్ లాజిస్టిక్ హబ్‌లు, రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్), మెట్రో ఫేజ్ - 2 వంటి ప్రాజెక్టులు పారిశ్రామికా భివృద్ధికి మరింత ప్రోత్సాహం ఇవ్వనున్నాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయబోతున్న ఫ్యూచర్ సిటీ-.. ఫిన్టెక్, క్లైమేట్‌టె-క్, స్మార్ట్ మొబిలిటీ- ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా మారబోతోంది. మిగతా2లో...

## కులగణన సర్వే నిర్వహించడం అంత తేలిక కాదు

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న స్థాయిలో డేటా మరే రాష్ట్రంలోనూ లేదు. ధనం, భూమి ఎవరి చేతుల్లో ఉన్నాయో తెలిపే డేటా తెలంగాణలో ఉంది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తేయాల్సిన అవసరం ఉంది. అది పూర్తిగా బిజెపి భావజాలం. కులగణనను సరైన రీతిలో బిజెపి సర్కారు చేయదు. దేశ అసలైన వాస్తవ చిత్రాన్ని బహిర్గతం చేయడానికి బిజెపి ఇష్టపడదని రాహుల్ అన్నారు. సమాజాన్ని వేగంగా డెవలప్ చేసే శక్తి ఒక్క విద్యకే ఉందన్నారు దేశానికి ఇంగ్లీషు విద్య ఇప్పుడుచాలా అవసరం.. దళిత, ఆదివాసీ పిల్లలు ఇంగ్లీషులో చదవాల్సిన టైం వచ్చిందన్నారు. ఇంగ్లీషు తోపాటు ప్రాంతీయ భాషలు కూడా ముఖ్యమే అన్నారు రాహుల్ గాంధీ. బీజేపీ నేతలు ఇంగ్లీషు వద్దంటు న్నారు.. వారి పిల్లలు ఏం మీడియంలో చదువుతున్నారో నిలదీయాలన్నారు రాహుల్ గాంధీ. వెనక బడిన వర్గాల పిల్లలు ఇంగ్లీషు చదవకూడదా అని ప్రశ్నించారు రాహుల్ గాంధీ. కుల గణన చాలా స్ఫూర్తిదాయకంగా నిర్వహించారు. దేశంలో సామాజిక న్యాయానికి ఇదో మైలురాయి అని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభినందించారు. దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాల్సిన అవసరం ఉంది.. కుల గణన నిర్వహణకు ఓ మార్గదర్శకం అన్నారు. కులగణన సక్సెస్ లో నిపుణుల కమిటీ- పాత్ర అద్భు తం అన్నారు. సరైన డేటా మన చేతిలో ఉంటే ఏదైనా చేయగలం.. ఇప్పుడు తెలంగాణ చేతిలో సంపూర్ణమైన డేటా ఉంది..తెలంగాణ అభివృద్ధికి ఇది ఎంతో తోడ్పడుతుందన్నారు రాహుల్. కులగణన నిర్వహించడం బీజేపీ సర్కర్ ఇష్టపడదు.. దేశ ముఖచిత్రాన్ని ప్రదర్శించేందుకు బీజేపీ ఇష్టపడదన్నారు.


## బండి సంజయ్, ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు నాన్‌బెయిలబుల్ వారెంట్

(మొదటి పేజీ తరువాయి)

జారీ చేసింది. హుజూరాబాద్ ఎన్నికల ప్రచారానికి సంబంధించి నమోదైన కేసులో కోర్టు ఎదుట హాజరు కావాలని ఎన్నిసార్లు నోటీసులు పంపినా బండి సంజయ్ హాజరు కాకపోవడంతో కోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ప్రస్తుతం వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు ఉన్నందున వ్యక్తిగత హాజరుకు మరికొంత సమయం కావాలని కొరుతూ బండి సంజయ్‌న్యాయవాది రీకాల్ పిటిషన్ దాఖలు చేయడంతో పాటు ఈ నెల 30వ తేదీన హాజరైయ్యేందుకు అనుమతి కోరనున్నారు. మరోక కేసులో రాష్ట్ర మంత్రికి సైతం నాన్‌బెయిలబుల్ వారెంట్ జారి అయింది. రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై ఎన్నికల సందర్భంగా నేరేడుచర్ల పోలీస్ స్టేషన్లలో కేసు నమోదైంది. ఈ కేసు విచారణకు మంత్రి ఉత్తమ్ గైర్హాజరు కావడంతో నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. కాగా, ఇప్పటికే ఈ కేసును కొట్టివేయాలంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు.

## సాగర్ కుడికాల్వ నుంచి ఎపికి నీరు విడుదల

- అనుమతులు లేకుండా నీటి విడుదలపై అభ్యంతరం
- కెఆర్‌ఎంబికి ఫిర్యాదు చేసిన తెలంగాణ



**హైదరాబాద్,జూలై24(తెలుగు వెలుగు):** శ్రీశైలం జలాశయం నిండక ముందే వచ్చిన వరదను వచ్చినట్టే నీటిని తరలించుకుపోతున్న ఏపీ దృష్టి ఇప్పుడు నాగార్జున సాగర్ పై పడిందని, కేఆర్‌ఎంబీ అనుమతి లేకుండా తాగు అవసరాల పేరుతో సాగర్ కుడి కాలువకు నీటిని విడుదల చేసుకున్నారు. దీనిపై తెలంగాణ కేఆర్‌ఎంబీకి ఫిర్యాదు చేసింది. 2023 నవంబర్ 30న ఎన్నికల కౌంటింగ్ సమయంలో ఏపి అధికారులు పోలీస్ బలగాలతో నాగార్జున సాగర్ ప్రాజెక్టు పై దౌర్జన్యంగా ప్రవేశించి ఏపీ వైపు నుంచి 13 గేట్లు- తమ ఆధీనంలోకి తీసుకున్నారు. దీంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్వాణ పై తెలుగు రాష్ట్రాల మధ్య వివాద రగిలింది. సాగర్ ప్రాజెక్టు సమస్యను పరిష్కరించేందుకు కేఆర్‌ఎంబి కృష్ణా రివర్ యాజమాన్యం బోర్డు రంగంలోకి దిగింది. నీటి వాటాల వాడకంపై తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాన్ని సద్దుమణిగేలా నీటి ఇరు రాష్ట్రాలకు నీటి వాటాలు కేటాయింపు నిర్వహించారు. దీంతోపాటు- ప్రాజెక్టు నిర్వహణ విషయంలో సైతం ప్రాజెక్టు 26 గేట్లలో తెలంగాణ వైపున్న13 గేట్లను తెలంగాణ అధికారులు ఏపీ వైపు ఉన్న 13 గేట్ల నిర్వహణ ఆయా రాష్ట్రాల అధికారులే మైం-టైన్ చేసేలా కేఆర్ ఎంబీ ఆదేశాలను జారీ చేసింది. అప్పటినుంచి భద్రత విషయంలో కేంద్ర సీఆర్పీఎఫ్ బలగాలు నాగార్జున సాగర్ ప్రాజెక్టును పూర్తిస్థాయిలో తమ ఆధీనంలోకి తీసుకున్నారు. సుమారు 18 నెలల పాటు- ఇటు- తెలంగాణ అటు- ఏపీ వైపు భద్రత బలగాలు డ్యాం పై విధులు నిర్వహిం చారు. సాగర్ ప్రాజెక్టు పై నెలకొన్న ప్రాజెక్టు నిర్వహణ, భద్రత, నీటి వాటాల పంపకం, మరమ్మ తుల వంటి విషయంలో కేఆర్ ఎంబీ తీసుకుని నిర్ణయాలకు ఆదేశాలకు ఇరు రాష్ట్రాలు కట్టుబడి పని చేస్తున్నాయి. కానీ తాజాగానిన్న ఏపీ అధికారులు కేఆర్ ఎంబీ నిబంధనలను ఉల్లంఘించి నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి కుడికాలువకు అక్రమంగా నీటిని వదిలారు. దీంతో మరోసారి తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదం రేకెత్తింది. సాగర్ కుడి కాల్వకు అక్రమ నీటి తరలింపును వెంటనే ఆపాలని కోరుతూ తెలంగాణ ఇరిగేషన్ అధికారులు కృష్ణా రివర్ బోర్డు కు ఫిర్యాదు చేశారు.

## కెటిఆర్‌కు సిఎం జన్మదిన శుభాకాంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ సీఎంవో అధికారిక 'ఎక్స్' ఖాతాలో పోస్టు పెట్టారు. అలాగే కేటీఆర్‌కు ఆయన చెల్లెలు, ఎమ్మెల్సీ కవిత జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 'అన్నయ్య.. కేటీఆర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు' అని ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇదిలావుంటే కేటీఆర్ జన్మదిన వేడుకలు తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. పార్టీ నేతలు, కార్యకర్తల మధ్య కేటీఆర్ కేక్ కట్ చేశారు. వివిధ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తెలంగాణ భవన్‌కు తరలివచ్చి ఆయనకు బర్త్‌డే విషెస్ తెలిపారు. వారందరికీ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. తనను అభిమానించే వారి ప్రేమ, ఆశీర్వాదాలతో మరింత ఉత్సాహంగా ప్రజాసేవలో పాల్గొంటానని చెప్పారు. ఈ వేడుకల్లో మాజీ మంత్రులు మల్లారెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తదితరులు పాల్గొన్నారు. పుట్టినరోజు సందర్భంగా కేటీఆర్ తన తల్లిదండ్రులు కేసీఆర్, శోభ ఆశీర్వాదం తీసుకున్నారు. తన సతీమణి శైలిమ, కుమారుడు హిమాన్షుతో కలిసి వెళ్లి కేసీఆర్‌ను కలిశారు.

## 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

డేటా సెంటర్లు, గ్లోబల్ క్యాపబిలిటీ- సెంటర్లు, ఏఐ ల్యాబ్‌లు, ఏరోస్పేస్ క్లస్టర్లలో వేగవంతమైన వృద్ధి నమోదవుతోంది. ఏడాదన్నర వ్యవధిలో కొత్తగా 3.2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించాం. 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో యూఏఈకి తెలంగాణ ఎగుమతులు 2.5 రెట్లు- పెరిగాయి. ఇందులో ఫార్మా, ఏరోస్పేస్, డిజిటల్ సేవలు, ఫుడ్ ప్రాసెసింగ్ కీలక పాత్ర పోషించాయి. ఇప్పటికే యూఏఈకి చెందిన లులు గ్రూప్, డీపీ వరల్డ్, నాఫ్కో వంటి కంపెనీలు ఇక్కడ పెట్టు-బడులు పెట్టాయి. మరింత మంది పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి. యూఏఈ మాదిరిగానే తెలంగాణ కూడా సమయం, నమ్మకం, పరివర్తనకు విలువ ఇస్తుంది. ఇక్కడ ఏఐ, లైఫ్ సైన్సెస్, గ్రీన్ హైడ్రోజన్, లాజిస్టిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆగ్రో ఎగుమతులు, ఏరోస్పేస్, డిఫెన్స్ తయారీ రంగాల్లో మంచి అవకాశాలు ఉన్నాయని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు.

## దేశానికి దిశ చూపేలా తెలంగాణ కులగణన

(మొదటి పేజీ తరువాయి)

జరిగింది. ఇది 88 కోట్ల పేజీల్లో నిక్షిప్తమైంది. ప్రధాని మోదీకి బీసీలపై నిజమైన ప్రేమ లేదు. కొన్ని విషయాల్లో మోదీ సర్కార్ దిగివచ్చేలా రాహుల్‌గాంధీ పోరాటం చేశారు. ఆయన పోరాడినందువల్లే మూడు రైతు చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. కులగణన చేసేందుకు కూడా దిగి వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగాప్రధాని మోడీపై సీఎం రేవంత్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ బీసీ కాదని.. ఆయన కన్వర్టెడ్ ఓబీసీ అంటూ కామెంట్స్ చేశారు. కన్వర్టెడ్ అయిన మోడీ బీసీల కోసం ఏం చేయరని విమర్శించారు. బీజేపీ మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ కుల గణనకు వ్యతిరేకమని ఆరోపించారు. భారత్ జోడో యాత్రలో కుల గణన చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని.. ఆయన మాట ప్రకారం తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కుల గణన సర్వే విజయవంతంగా నిర్వహించామన్నారు. రాహుల్ గాంధీ మాటే తమకు లక్ష్మణ రేఖ అని స్పష్టం చేశారు. దేశానికి ఒక దిశను చూపించేలా కులగణన సర్వే చేశామని.. తద్వారా కుల గణనపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. మొదటి నుంచి క్యాస్ట్ సెన్సస్‌కు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని తెలంగాణలో విజయవంతంగా కుల గణన పూర్తి చేసి మన దారిలోకి తీసుకొచ్చామని చెప్పారు. చివరకు జనగణనలో కుల గణన చేసేలా ప్రధాని మోడీ అంగీకరించక తప్పని పరిస్థితి తెచ్చామన్నారు. మొత్తానికి మోడీని రాహుల్ గాంధీ రూట్లోకి తీసుకురాగలిగామని.. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్త జనగణనలో కుల గణన చేయాలని నిర్ణయించడం రాహుల్ గాంధీ సక్సెస్ అని అన్నారు. తెలంగాణ మోడల్ ను వివిధ రాష్ట్రాల్లో ఎంపీలు చెప్పాలనదే మా ఆలోచన అని.. అందుకోసమే ఈ పవర్ పాయింట్ ప్రజంటేషన్ అన్నారు. కులగణన కేవలం సర్వేనే కాదని.. ఇది సొసైటి మెగా హెల్త్ చెకప్ అని అభివర్ణించారు. కుల గణన సర్వే ఆధారంగా తెలంగాణలో బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించామని.. ఇందుకు ఉద్దేశించిన మూడు బిల్లులను అసెంబ్లీలో ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్ ఉభయ సభల్లో ఈ బిల్లుల ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని మీరే ఒప్పించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వంపై పార్లమెంట్లో మీరు కొట్లాడండి.. బయట జంతర్ మంతర్ దగ్గర మేం కొట్లాడుతామన్నారు. కులగణనపై సోనియా గాంధీ ఇచ్చిన లేఖ నాకు సర్వస్వమని అన్నారు. కుల గణన సర్వేలో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు వివరాలు ఇవ్వలేదని.. వారి ముగ్గురిని తెలంగాణ జనభా నుంచి తీసేశామన్నారు. అంతకుముందు తెలంగాణ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే ఇవాళ దేశానికి దిక్సూచిగా మారిందని అన్నారు. రాహుల్ గాంధీ హామీ మేరకు రాష్ట్రం అధికారంలోకి రాగానే కులగణన చేపట్టామని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి 150 ఇళ్లను ఒక బ్లాక్‌గా విభజించి సమగ్రమైన సర్వే నిర్వహించినట్లు- వివరించారు. కాంగ్రెస్ ఒత్తిడితో దేశవ్యాప్తంగా కులగణన చేసేందుకు కేంద్రం దిగి వచ్చిందని తెలిపారు.

## భారత్-బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

- ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రుల సంతకాలు
- బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కిస్తుందన్న మోడీ

**లండన్,జూలై24(తెలుగు వెలుగు):** భారత్-బ్రిటన్ మధ్య చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఒప్పందంపై ఇరు దేశాలు సంతకాలు చేశాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ సమక్షంలో ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రులు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. దీని ద్వారా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడంతోపాటు- ఇరు దేశాల మధ్య ఏటా 34 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుందని అంచనా. ఒప్పందం అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. భారత్-బ్రిటన్ భాగస్వామ్యంలో విజన్-2035 లక్ష్యంగా సాగుతున్నాం. ఏఐ, సైబర్ సెక్యూరిటీ- వంటి అంశాల్లో కలిసి సాగుతాం. బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కనుంది. ఆరు బ్రిటన్ యూనివర్సిటీ-లు భారత్‌లో క్యాంపస్‌లు ఏర్పాటు-చేస్తున్నాయి. పహల్గాం ఘటనను ఖండించిన బ్రిటన్ ప్రధానికి ధన్యవాదాలు. ఉగ్రవాదం విషయంలో ద్వంద్వ ప్రమాణాలకు అవకాశమే లేదు.ప్రజాస్వామ్య స్వేచ్ఛను దుర్వినియోగం చేసేవారి పట్ల కఠినంగా ఉంటాం. పలు దేశాల మధ్య తలెత్తుతున్న ఉద్రిక్తతల పట్ల ఆందోళన చెందుతున్నాం. ప్రపంచదేశాల మధ్య శాంతి నెలకొల్పే విషయంలో భారత్-బ్రిటన్‌లు కలిసి ముందుకు సాగుతాయి. ఇది విస్తరణవాదానికి కాలం కాదు.. ఇది శాంతికి సమయం. అహ్మదాబాద్ విమాన దుర్ఘటన మృతుల్లో బ్రిటన్‌లోని ఎన్నారైలు ఉన్నారు. మృతులకు మరోసారి సంతాపం తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఎన్నారైలు భారత సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడుతున్నారు. క్రికెట్ అంటే ఓ ఆట కాదు... ఆదో పాషన్. క్రికెట్ తరహాలో భారత్-



బ్రిటన్ దీర్ఘకాల భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నాం. బ్రిటన్ ప్రధాని ఆతిథ్యానికి ధన్యవాదాలు. దాని గురించి చింతించకండి అని పేర్కొన్నారు. జరిగిన దానికి అనువాదకురాలు క్షమాపణలు చెప్పగా.. పర్లేదరటూ పరిస్థితిని చక్కదిద్దారు. ఇదంతా గమనించిన బ్రిటన్ ప్రధాని స్టార్మర్ చిరునవ్వులు చిందించారు. 'సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం' పేరుతో చేసుకున్న ఒప్పందంపై ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రులు సంతకాలు చేశారు. దీని ద్వారా భారత్- బ్రిటన్ ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడంతోపాటు- ఇరుదేశాల మధ్య ఏటా 34 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుందని అంచనా.

## తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం 2.0 ఉద్యమం

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. తెలంగాణ సీఎం, డిప్యూటీ- సీఎం, మంత్రిమండలి, ఎంపీలకు ఖర్గే ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో మల్లికార్జున ఖర్గే పోస్ట్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం 2.0 ఉద్యమాన్ని ప్రారంభించిందని చెప్పుకొచ్చారు. బలహీన వర్గాల కోసమే ఈ న్యాయ పోరాటమని నొక్కిచెప్పారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ నిరంతర పోరాటం చేస్తోందని ఉద్ఘాటించారు. దశాబ్దాలుగా పక్కకు నెట్టివేయబడిన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల ప్రజల గళంగా కాంగ్రెస్ పనిచేస్తోందని మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు.దేశ జనాభాలో మెజార్టీ సంఖ్య అయినా... కార్పొరేట్ బోర్డులు, న్యాయవ్యవస్థ, బ్యూరోక్రసీ, ఉన్నత విద్యాసంస్థల్లో వర్ణహీనత కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర విశ్వ విద్యాలయాల్లో కూడా అన్యాయం జరుగుతోందని.. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించారని గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా జాతీయ కుల గణాంకాల సమీక్ష జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. ప్రజల ఒత్తిడితోనే కులగణనకు మోదీ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. కానీ, 50 శాతం రిజర్వేషన్ పరిమితిని తొలగించలేదు. ఢిల్లీలో ఏఐసీసీ నేత మల్లికార్జున ఖర్గే నివాసంలో ఆయనతోపాటు- రాహుల్ గాంధీని తెలంగాణ నేతలు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చలు చేపట్టారు. అంతేకాకుండా 50శాతం రిజర్వేషన్ నిబంధనను తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ప్రజల ఒత్తిడికి లోనై కుల గణన నిర్వహించేందుకు అంగీకరించినా, 50 శాతం పరిమితిని తొలగించడానికి సిద్ధంగా లేదని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా సంస్థలలో ఓబీసీలకు 42శాతం రిజర్వేషన్లు సిఫారసు చేసిందని.. ప్రస్తుతం ఈ బిల్లు రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తున్నదని ఆయన గుర్తు చేశారు.

## భారత టెక్కీలను దూరం పెట్టండి

- అమెరికన్లకు ఉద్యోగాలపై ఫోకస్ పెట్టాలి
- గూటుల్, మైక్రోసాఫ్ట్‌లకు ట్రంప్ సూచన

**వాషింగ్టన్,జూలై24(తెలుగు వెలుగు):** గూగుల్, మైక్రోసాఫ్ట్ లాంటి మేటి టెకీ కంపెనీలకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. విదేశీ ఉద్యోగులను తీసుకోవడం ఆపేయాలన్నారు. ముఖ్యంగా ఇండియా లాంటి దేశం నుంచి టెకీలను రిక్రూట్ చేసుకోవద్దు అన్నారు. వాషింగ్టన్‌లో జరిగిన ఏఐ సదస్సులో ఆయన మాట్లాడారు. అమెరికా కంపెనీలు స్వదేశంలో ఉద్యోగాలు క్రియేట్ చేయడంపై ఫోకస్ పెట్టాలన్నారు. చైనాలో ఫాక్టరీలు నిర్మించడం కానీ, భారతీయ టెకీ ఉద్యోగులను రిక్రూట్ చేయడం లాంటివి వద్దన్నారు. టెకీ కంపెనీలు ప్రదర్శిస్తున్న గ్లోబల్ మైండ్‌సెట్‌ను ఆయన విమర్శించారు. ఇలాంటి విధానం వల్ల అనేక మంది అమెరికన్లు ఇబ్బంది పడుతున్నట్లు- చెప్పారు. అమెరికా స్వేచ్ఛను వాడుకుని




కొన్ని టాప్ కంపెనీలు అధిక లాభాలు గడించినట్లు- తెలిపారు. ఆ కంపెనీలు విదేశాల్లో ఎక్కువగా పెట్టు-బడి పెట్టాయన్నారు. ట్రంప్ అధ్యక్ష హయంలో ఇక రోజులు ఉండవని ఆయన అన్నారు.ఈ సందర్భంగా వైట్ హౌస్ యాక్షన్ ఎ÷-లాన్ సహా కృత్రిమ మేధకు సంబంధించిన మూడు కార్యనిర్వాహక ఉత్తర్వులపై ట్రంప్ సంతకం చేశారు. ఈ సందర్భంగా డోనాల్డ్ ట్రంప్ అమెరికా కొత్త ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బ్లూప్రింట్ ను విడుదల చేశారు. కీలక సాంకేతిక పరిజ్ఞానంలో చైనాపై అమెరికా ఆధిపత్యాన్ని కొనసాగించే ప్రయత్నంలో పర్యావరణ నిబంధనలను సడలించడం, మిత్ర దేశాలకు కృత్రిమ మేధ ఎగుమతులను విస్తరించడం లక్ష్యంగా ఈ కొత్త కృత్రిమ మేధ బ్లూప్రింట్ ను ట్రంప్ విడుదల చేశారు. 21వ శతాబ్దాన్ని.. ఏఐ నిర్వచించే పోరాటంగా అభివర్ణించిన ట్రంప్.. చైనాతో సాంకేతిక ఆయుధ పోటీని వివరిస్తూ ఈ ప్రణాళికను విడుదల చేశారు.

## గోదావరి వద్ద పెరుగుతున్న నీటిమట్టం

**భద్రాచలం,జూలై24(తెలుగు వెలుగు):** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో పాటు ఎగువ నుంచి వస్తున్న ప్రవాహంతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం పెరుగుతోంది. భద్రాచలం వద్ద గురువారం ఉదయం గోదావరి నీటిమట్టం 21 అడుగుల వద్ద



ప్రవహిస్తోంది. నీటిమట్టం పెరగడంతో దుమ్ముగూడెం మండలం పర్ణశాల వద్ద నార చీరల ప్రాంతం వరద నీటిలో మునిగింది. సీతమ్మ వాగులోకి నీరు చేరడంతో నార చీరల ప్రాంతానికి పర్యాటకులను ఆపివేశారు. చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువ నుంచి వస్తున్న వరదతో నీటిమట్టం పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. మరోవైపు గోదావరి తీరంలో ప్రజలను అప్రమత్తం చేశారు.

# జహీరాబాద్ డయాలసిస్ కేంద్రానికి జాతీయ అవార్డు




**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి జులై 24:** జహీరాబాద్ లోని డయాలసిస్ కేంద్రానికి ప్రత్యేక గుర్తింపు దక్కింది. జాతీయ స్థాయిలో బెస్ట్ సెంటర్ గా అవార్డును తగ్గించుకుంది. ఇక్కడ ప్రతిరోజు 35 నుంచి 40 మంది రోగులకు వైద్యులు డయాలసిస్ చేస్తున్నారు వేర్ ఇస్ ఏమైనా గుర్తించిన కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో అవార్డు ప్రకటిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది జాతీయ స్థాయి అవార్డు రావడంపై జిల్లా వైద్యధికారి గాయత్రి దేవి అభినందించారు

# అపర భగీరథుడు సర్ ఆర్థర్ కాటన్: ఎమ్మెల్యే నల్లమిల్లి




**తెలుగు - వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి) :** ధవళేశ్వరం ఆనకట్ట నిర్మించి లక్షల ఎకరాలకు సాగునీరు,మరెన్నో ప్రాంతాలకు త్రాగునీరు అందించిన యోధుడు సర్ ఆర్థర్ కాటన్.గురువారం ఆర్థన్ కాటన్ వర్ధంతి సందర్భంగా అనపర్తి మండలం రామవరంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ ధవళేశ్వరం ఆనకట్ట నిర్మించి ఉభయగోదావరి జిల్లాలను సస్యశ్యామలం చేసిన దార్శనికుడు సర్ ఆర్థర్ కాటన్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు గిరడా గంగాభవాని (రామవరం),గొల్లు హేమ తులసి(కుతుకులూరు), మాజీ సర్పంచ్ తేనెల శ్రీను, కూటమి నేతలు నల్లమిల్లి గోపాలకృష్ణారెడ్డి, నల్లమిల్లి సుబ్బారెడ్డి, కర్రి చిన్నారెడ్డి, మండల బిజెపి మాజీ అధ్యక్షులు తాడి గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు బడిలో సోలార్ సిసి కెమెరాలు..

**- మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల ఔదార్యం**

**- స్వగ్రామంలో బడికి సేవలు..**



తన స్వగ్రామంలో పిల్లలు చదివే సర్కారు బడికి సేవలు అందించి మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల తన ఔదార్యాన్ని చాటారు. పాఠశాలలో రక్షణలో భాగంగా కేశంపేట మండలం పాపిరెడ్డి గూడెం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సోలార్ సిసి కెమెరాలను ఆమె ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయులు, బాలికలు ఉంటారని వారి రక్షణ నిమిత్తం ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి ఫలితాలు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.

# అప్పుల బాధ భరించలేక వ్యక్తి ఆత్మహత్య



**గొల్లపల్లి( తెలుగు వెలుగు )** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం తిరుమలపురం పీడీ గ్రామానికి చెందిన గండికోట రమేష్ తండ్రి వెంకటయ్య వయసు 37 సంవత్సరాలు కులం వడ్డెర వృత్తి కూలి అప్పుల బాధ భరించలేక తన ఇంటిలోని స్లాబ్ గల కొక్కెంకు చీరతో ఉరి వేసుకుని చనిపోగా అతను భార్య అయిన గండికోట మంజుల యొక్క ఫిర్యాదు మేరకు గొల్లపల్లి ఎస్సై ఎం కృష్ణ సాగర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది. మృతునికి ముగ్గురు పిల్లలు కలరు.

# గుమ్మడిదలలో కేటీఆర్ జన్మదిన వేడుకలు



సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని సిజిఆర్ కార్యాలయంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. అనంతరం కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కేటీఆర్ నాయకత్వం రాష్ట్రానికి విశేషమైన ప్రగతిని తీసుకువచ్చిందని ప్రశంసించారు. గ్రామీణాభివృద్ధి, యువత ఆకాంక్షలకు న్యాయం చేయడంలో ఆయన పాత్ర కీలకమన్నారు. కేటీఆర్ లాంటి ప్రజానేత జన్మదినాన్ని జరపడం గొప్ప గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు. వేడుకల్లో మాజీ సర్పంచ్ లు శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్ దోమడుగుశంకర్, శ్రీనివాస్, నాయకులు దేవేందర్ రెడ్డి, మొగులయ్య, మంద భాస్కర్ రెడ్డి, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, వినోద్, గోపాల్, రమేష్, చంద్రశేఖర్, సంజీవరెడ్డి, ఆంజనేయులు యాదవ్, యాదిరెడ్డి, గోపాల్, మహేష్, ప్రవీణ్ రెడ్డి, మల్లేష్, పద్మారెడ్డి, కర్ణాకర్ రెడ్డి, భార్గవ్ చారి,పలువురు మాజీప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, పాల్గొన్నారు.

# ఆనకట్ట నిర్మాణంతో డెల్టా ప్రాంతం సస్యశ్యామలం : సబ్బెళ్ళ కృష్ణారెడ్డి



**తెలుగు - వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి):** బ్రిటిష్ ఇంజనీర్ గా ధవళేశ్వరం ఆనకట్ట నిర్మించిన కాటన్ దొర గోదావరి జిల్లాల చరిత్ర మారుస్తూ సాగు నీటి విప్లవానికి నాంది పలికారని, డెల్టా ప్రాంతాన్ని సస్యశ్యామలంగా మార్చిన కాటన్ దొర ప్రజల హృదయాల్లో దైవంగా నిలిచారని అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, వైసిపి తూ.గో.జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి అన్నారు.గురువారం సర్ ఆర్థర్ కాటన్ వర్ధంతి సందర్భంగా అనపర్తి మండలం రామవరంలో కాటన్ దొర విగ్రహానికి కృష్ణారెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పీహెచ్సీ మాజీ చైర్మన్ గుడిమెట్ల వెంకటరెడ్డి, పంచాయతీ పాలకవర్గ సభ్యులు కర్రి రామచంద్రారెడ్డి, నల్లమిల్లి వెంకటరెడ్డి పద్మావతి, పార్టీ నేతలు కర్రి గాంధీ రెడ్డి, కర్రి గోపాల రెడ్డి, నల్లమిల్లి అచ్చిరెడ్డి, తమలంపూడి దేవేందర్ రెడ్డి, పులగం శివారెడ్డి, అప్పారావు,టేకి రాఘవ, కొవ్వూరి ఆదిరెడ్డి, చింతా ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# బీసీ వర్గాల ప్రాధాన్యతనే ముఖ్యం

- **షాద్ నగర్ "ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్"**
- **ఢిల్లీకి బయలుదేరి వెళ్లిన ఎమ్మెల్యే శంకర్**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన నేపథ్యంలో ఆయనతో పాటు మరికొందరు ముఖ్యమైన ఆయా శాఖలకు సంబంధించిన మంత్రులు, ఎమ్మెల్యేలు రాష్ట్రానికి కీలకమైన విషయాలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే దిశగా ఢిల్లీ పర్యటన కొనసాగనుందనీ షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం శంకర్ ఢిల్లీ పయనమయ్యారు.శంషాబాద్ ఎయిర్ పోర్టులో ఈ సాయంత్రం ఢిల్లీకి బయలుదేరారు. ముఖ్యంగా బీసీ వర్గాల ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని, పార్లమెంటులో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదింపజేయాలనే లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోదీతో రేవంత్ కీలక సమావేశం నిర్వహించనున్నారని సీఎం రేవంత్ ఈ పర్యటనలో ప్రధానమంత్రి మోదీతో పాటు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కూడా కలవనున్నారనీ పేర్కొన్నారు. బీసీలకు సమాన న్యాయం కల్పించేందుకు అవసరమైన చట్టసవరణలపై రాష్ట్రపతి దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేయనున్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి కేంద్రానికి వెళ్లే ఈ అభ్యర్థనకు సానుకూల స్పందన వచ్చే అవకాశాలున్నట్లు ఎమ్మెల్యే శంకర్ భావిస్తున్నారు. ఈ పర్యటనలో కాంగ్రెస్ అగ్రనేతలతోనూ సీఎం సమావేశం కానున్నారనీ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేత సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో భేటీ అయి రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, రిజర్వేషన్ల అంశంపై చర్చించనున్నారని పేర్కొన్నారు. సీఎం రేవంత్ వెంట రాష్ట్ర మంత్రులు, ముఖ్య అధికారులు కూడా ఢిల్లీకి వచ్చారని ఈ పర్యటన రాష్ట్ర రాజకీయ పరిపక్వతకు దోహదపడేలా ఉండనుందనీ తాను కూడా ఢిల్లీ వెళ్తున్నట్లు తెలిపారు

# "అన్న క్యాంటీన్" నిర్మాణ పనుల్లో లోపాలపై ఎమ్మెల్యే ఆగ్రహం





**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** నియోజకవర్గ కేంద్రం "అనపర్తి"లో నిర్మిస్తున్న "అన్న క్యాంటీన్"పనులు అధికారులతో కలిసి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పరిశీలించారు.గురువారం అన్న క్యాంటీన్ పనులు పరిశీలించి లోపాలకు సంబంధించి అధికారులను నిలదీశారు.భవన నిర్మాణంలో ప్రాథమిక అంశాలు కూడా పాటించకపోవడం ఏమిటని నిలదీశారు.కనీసం వాటర్ క్యూరింగ్ కూడా తగినంత చేయడం లేదంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇటీవల తాను నిర్మాణ పనులను పరిశీలించడంతో లోపాలు సరి చేశారని ఎమ్మెల్యే నల్లమిల్లి అధికారుల పై ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వ ధనం వెచ్చించి నిర్మిస్తుంటే అలసత్వం వహిస్తున్నారని ఇటువంటి విధానాన్ని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వ భవన నిర్మాణ పనులను ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఎమ్మెల్యే నల్లమిల్లి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఈ,ఏఈలు కూటమి నేతలు పాల్గొన్నారు.

# ప్రజల మన్ననలు పొందుతున్న డిప్యూటీ ఎంపీడీవో ఎమ్ఎస్ఎన్ రెడ్డి






**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** క్రమం తప్పకుండా ప్రజారోగ్యం, ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా ప్రతి రోజూ మండలంలో ఏదో గ్రామంలో ఉదయాన్నే పర్యటిస్తూ సిబ్బందికి, ప్రజలకు పలు సూచనలు చేస్తూ తమ ఉద్యోగ ధర్మాన్ని నెరవేరుస్తూ ముందుకు పోతున్న పెదపూడి మండల డిప్యూటీ ఎంపీడీవో మేడపాటి సత్యన్నారాయణరెడ్డి ప్రజల మన్ననలు పొందుతున్నారు.అదే బాణీ కొనసాగిస్తూ గురువారం డిప్యూటీ ఎంపీడీవో ఎం.సత్యనారాయణ రెడ్డి మండల కేంద్రం పెదపూడిలోని మారుమూల ప్రాంతాల్లో పర్యటించి తడి పొడి చెత్త విడివిడిగా ఇస్తే కలిగే ప్రయోజనాలు,పరిసరాల పరిశుభ్రత పై ఐసిసి కార్యకలాపాలు నిర్వహించారు. మన ఇల్లు,మన పరిసరాలే కాకుండా పంచాయతీ వీధులు, డ్రైన్లు పరిశుభ్రంగా ఉంచాలని డిప్యూటీ ఎంపీడీవో ఎమ్ఎస్ఎన్ రెడ్డి సూచించారు. పొడి చెత్త వారానికోసారి,తడి చెత్త ప్రతి రోజూ ఇచ్చి తీరాలని తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రజలు గ్రామ వీధుల్లో ఎదుర్కొంటున్న సమస్యల్ని అడిగి తెలుసుకుని ఆ సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శిని డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి ఆదేశించారు.

# డాక్టర్ పట్టా పట్టాడు.. స్వదేశానికి చేరాడు..

- **జార్జియా నుంచి ఇండియాకు చేరిన డాక్టర్ సాయి శశాంక్**
- **ఘన స్వాగతం పలికిన బంధుమిత్రులు**





అవాంతరాలను దాటి మేధస్సును చాటి మొత్తానికి విదేశాల్లో డాక్టర్ పట్టా సాధించాడు.. విజయవంతంగా భారతావనిలోకి అడుగు పెట్టాడు. షాద్ నగర్ నివాసి అయిన డాక్టర్ జక్కుల సాయి శశాంక్ కు అతని బంధుమిత్రులు గురువారం ఘన స్వాగతం పలికారు. పట్టణానికి చెందిన యువకుడు సాయి శశాంక్ జార్జియా దేశం నుంచి ఎంబీబీఎస్ చదువు పూర్తిచేసుకుని పట్టాతో దేశంలో అడుగుపెట్టాడు. ఆయన 2018వ సంవత్సరంలో ముందు ఉక్రెయిన్ దేశానికి వెళ్లి నాలుగో సంవత్సరం వరకు అక్కడి ఎంబిబిఎస్ బోగో మొలైట్స్ నేషనల్ మెడికల్ యూనివర్సిటీలో చదివాడు. అయితే 2022 సంవత్సరంలో రష్యా, ఉక్రెయిన్ యుద్ధ నేపథ్యంలో భారత ప్రభుత్వం ఉక్రెయిన్ లోని ఎంబిబిఎస్ భారతీయ విద్యార్థులను దేశానికి తీసుకువచ్చారు. కాగా 2023 సంవత్సరంలో తన చదువును జార్జియా దేశానికి మార్చుకొని అక్కడి కౌకాసిస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీలో చేరాడు. ఈ ఏడాది జూన్ 10వ తేదీ నాటికి ఎంబిబిఎస్ పరీక్షలు పూర్తిచేసుకుని ఎంబిబిఎస్ పట్టాతో తిరిగి వచ్చాడు. కాగా గురువారం శంషాబాద్ విమానాశ్రయంలో ఆయనకు సోదరుడు జె. నవతరుణ్, అక్క అనూష, బావ శంకర్, పెద్దమ్మ సువర్ణ, బావమరిది హరీష్ శశాంక్ కు స్వాగతం పలికారు. అదేవిధంగా తల్లిదండ్రులు జక్కుల శ్రీనివాస్, లక్ష్మి ఇంటిదగ్గర శశాంక్ స్వాగతం పనికి ప్రేమతో హత్తుకున్నారు. వైద్యవృత్తిలో అంకితభావంతో పనిచేసి ప్రజలకు సేవలు అందిస్తానని ఈ సందర్భంగా డాక్టర్ సాయి శశాంక్ తెలిపారు..

# వారిది విధ్వంసం.. మాది విద్యాభివృద్ధి..

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..
- ఫరూక్ నగర్ హైస్కూల్ అభివృద్ధి నేపథ్యంలో ఎమ్మెల్యేను కలిసిన పూర్వ విద్యార్థులు..
- తమ పాఠశాల అభివృద్ధి చేస్తున్నందుకు స్థానిక పూర్వ విద్యార్థుల కృతజ్ఞతలు..





గత పాలకులు విద్యను విధ్వంసం చేశారు.. ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేశారు.. మా ప్రభుత్వం విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టింది.. విద్యార్థులకు అన్ని సదుపాయాల కల్పించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తుంది.. అంటూ ఎమ్మెల్యే వేర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూక్ నగర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలను అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సంకల్పించిన నేపథ్యంలో పూర్వ విద్యార్థులు ఆయనను కలుసుకున్నారు. పురపాలిక పరిధిలోని 12వ వార్డుకు చెందిన వివిధ పార్టీల నాయకులు, పూర్వ విద్యార్థులు కలిసి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని కూడా అందజేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. సమంత తాముగా పార్టీలకు అతీతంగా ముందుకు వచ్చిన ఫోటో విద్యార్థులను ఎమ్మెల్యే ఎల్లపల్లి శంకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందేమోహన్, 12వ వార్డుకు చెందిన ఆకుల ప్రదీప్, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఖదీర్, గంగమోని సత్యం, మేడిగ వీరేష్, నందిగామ నరసింహ, వెంకటేష్ గౌడ్, గంగమోని సత్తయ్య, బాలకృష్ణ, ప్రభాకర్, కురువ గడ్డ భాను, కడమోని గణేష్, వీరాంజనేయులు, కొక్కు సునీల్, రామాంజనేయులు, శివ, మంగలి రఘు, మంగలి శ్రీకాంత్, కుమ్మరి రవితేజ, కుమ్మరి శ్రావణ్, గంద్రాతి సాయి, శ్రీకాంత్, కమ్మరి మహేష్, కమ్మరి రంజిత్, కడమోని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ జన్మదిన వేడుకలు







పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఇంద్రేశం గ్రామంలో ఇటీవల ప్రభుత్వ వ్యతిరేకంగా సోషల్ మీడియాలో వ్యక్తీకరణ చేసిన కారణంగా అక్రమంగా అరెస్టైన సోషల్ మీడియా యాక్టివిస్ట్ నల్ల బాలు శశిధర్ గౌడ్ గారి నివాసాన్ని ఈ రోజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి శ్రీ కే. తారక రామారావు (కేటీఆర్) గారు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ శ్రీ ఆదర్శ్ రెడ్డి గారు కూడా పాల్గొన్నారు.అనంతరం నల్లబాలు కుటుంబ సభ్యులతో కలిసి కేటీఆర్ గారి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా "బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ మీతో ఉంది, అండగా నిలుస్తుంది" అని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.తరువాత "గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమంలో భాగంగా మాధారం గ్రామంలో చేపట్టబోయే శ్రీ పంచముఖి హనుమాన్ విగ్రహానికి రూ.1,11,000 విరాళాన్ని శ్రీ ఆదర్శ్ రెడ్డి గారు స్వయంగా ఆలయ కమిటీకి అందజేశారు. అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, పటాన్‌చెరు మాజీ జడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్జి, జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి, %జ+=% ట్రస్ట్ చైర్మన్ మరియు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్, రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య తదితర నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు.

# నిండుకున్న నారింజ బ్యారేజ్







**జహీరాబాద్,తెలుగు వెలుగు ప్రతినిధి జూలై 24:** జహీరాబాద్ మండలం కొత్తూరు (బి) గ్రామంలోని నారింజ బ్రిడ్జి కమ్ రెగ్యులేటర్ ఇటీవల కురుస్తున్న వర్షాలకు నిండుకుండలా మారింది. 85 ఎం సి ఎఫ్ టి ల సామర్థ్యం గల ఈ ప్రాజెక్ట్ పూర్తి స్థాయి సామర్థ్యంతో జలకళను సంతరించుకొంది. 498 క్యూసెక్కు ల ఇంఫ్లో నీరు వస్తుండగా అంతే నీరు ఔట్ ఫ్లో గా వెళు తుంది. వరద నీటి ప్రవాహం పెరిగితే గేట్లు ఎత్తవలసి ఉంటుందని ఇరిగేషన్ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ జనార్దన్ రావు తెలియజేశారు. నారింజ బారేజ్ వరద ఉధృతిని అంచనా వేస్తూ 24/7 తమ సిబ్బంది పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట ఇంజనీరింగ్ సిబ్బంది జానకిరామ్, పాండు, రఘు, ఎం ఎం మహబూబ్ అలీ, లస్కర్లు చోటుమియా, రాజు లు ఉన్నారు

# షాద్ నగర్‌కు 250 టన్నుల యూరియా తక్షణమే విడుదల

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి
- ఎంపీ డీకే అరుణ సహకారంతో మార్క్ ఫెడ్ అధికారులను కలుసుకున్న పాలమూరు విష్ణు






బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ గారి సూచన మేరకు తెలంగాణ మార్క్ ఫెడ్ జనరల్ మేనేజర్ విష్ణువర్ధన్ రావుని కలిసి షాద్ నగర్ నియోజకవర్గంలో గల యూరియా కొరత గురించి ఆయన దృష్టికి తీసుకురాగా ఆ సమస్య గురించి పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ తమతో మాట్లాడిన విషయం తెలిపి ఎంపీ సూచన మేరకు షాద్ నగర్ నియోజకవర్గంలో విరివిగా కురుస్తున్న వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని షాద్ నగర్ నియోజకవర్గ రైతులకు అదనంగా 250 టన్నుల యూరియా ఈరోజే తక్షణమే విడుదల చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని స్పందించిన పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మకు తెలంగాణ మార్క్ఫెడ్ జనరల్ మేనేజర్ విష్ణువర్ధన్ రావుకు, జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ ఉషాతో మాట్లాడి సమస్యను పరిష్కరించిన ఎంపీకి షాద్ నగర్ నియోజకవర్గ రైతాంగం తరుపున పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు..

# డంప్ యార్డ్ పై చర్యలు తీసుకోండి

- బిజెపి పట్టణ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి డిమాండ్





గత కొన్నేళ్లుగా డంప్ యార్డ్ పై పిర్యాదులు చేసినా అధికారులు స్పందించకపోవడంతో బుధవారం స్థానికులతో కలిసి బొల్లారం మున్సిపల్ బిజెపి పట్టణ అధ్యక్షుడు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి చెత్త తరలించే వాహనాలను అడ్డుకున్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని గాంధీ నగర్ లో శ్మశాన వాటిక సమీపంలో ఉన్న డంప్ యార్డ్ కారణంగా దుర్వాసన వస్తుందని, ఎన్నో రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు మున్సిపల్ అధికారులకు పిర్యాదులు చేసారు. అధికారులు బదిలీలు జరిగి కొత్త అధికారులు వస్తున్నారు తప్ప సమస్యలు పరిష్కారం కావడం లేదని స్థానికులు ఆరోపించారు. బుధవారం చెత్త తరలించే వాహనాలను అడ్డుకోవడంతో మున్సిపల్ కమిషనర్ కిషన్ అక్కడకు చేరుకుని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలపై స్థానికులతో పాటు బిజెపి పట్టణ అధ్యక్షుడు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి సమస్యలపై కమీషనర్ కు వివరించారు. సమస్యలపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం స్థానికులతో కలిసి బొల్లారం మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని మరోసారి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడతామని ఆయన హెచ్చరించారు.

# వర్కింగ్ జర్నలిస్ట్ మీడియా కౌన్సిల్ యూనియన్‌లో జర్నలిస్ట్‌లో చేరిక







**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి జూలై 24:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణములో వర్కింగ్ జర్నలిస్ట్ మీడియా కౌన్సిల్ సమావేశం అట్టహసంగా నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ మీడియా కౌన్సిల్ ఇంచార్జ్ షేక్ మహేబూబ్ ,వర్కింగ్ జర్నలిస్ట్ మీడియా కౌన్సిల్ ఇన్చార్జి జానారెడ్డి పాల్గొన్నారు. అనంతరం మహేబూబ్ మాట్లాడుతూ జర్నలిస్ట్ ల పిల్లలకు స్కూల్ ఫీజు పై 50 శాతం రాయితీ ఇవ్వాలని, ఆ రాయితీ కొన్ని స్కూల్ లలో అమలు అవుతుంది మరి కొన్ని స్కూల్ లలో అమలు కావడం లేదని అలాంటి పాఠశాలలపై డి ఈ ఓ చర్యలు తీసుకోవాలి అన్నారు.వర్కింగ్ జర్నలిస్ట్ లకు డబుల్ బెడ్ రూమ్ విషయం పై పై స్థాయి అధికారులతో మాట్లాడి డబుల్ బెడ్ రూమ్ లు వచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకాశ్ ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్ట్ మీడియా కౌన్సిల్ యూనియన్ లో జహీరాబాద్ కు చెందిన కొంతమంది యూనియన్ లో చేరారు.వారిని తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ మీడియా కౌన్సిల్ ఇంచార్జ్ షేక్ మహేబూబ్ సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జగత్ కృష్ణ ఉపాధ్యక్షులు బోయిన శేఖర్ శ్రీనివాస్ నాయక్ జర్నలిస్ట్ నాయకులు పాల్గొన్నారు.

# అందరికీ అండగా ఉంటా...

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- జర్నలిస్ట్ శ్రీనివాస్‌కు రూ.4.40లక్షల ఎల్వోసీ అందజేత



ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి అండగా ఉండి తన వంతు పూర్తి సహకారాన్ని అందిస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో హెచ్ఎం టీవీ జర్నలిస్ట్ శ్రీనివాస్ తల్లి ఆకుల నిర్మలమ్మ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలోఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.4.40 లక్షల ఎల్ఓసిని అందజేశారు. ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ జర్నలిస్టులు నిత్యం సమాజం కోసం పనిచేస్తుంటారని, అలాంటి వారికి అండగా నిలవాల్సిన బాధ్యత తనపై ఉందని అన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎంటివి జర్నలిస్టు శ్రీనివాస్ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ, కుమార్ గౌడ్, లింగారెడ్డిగూడెం అశోక్, యాదయ్య ప్రజలు పాల్గొన్నారు.

# నందిగామలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

- మొక్కలు నాటి, రోగులకు పండ్లు బ్రేడ్లు పంపిణి చేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్




బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు గారి జన్మదినం సందర్భంగా నందిగామ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మొక్కలు నాటి, రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కటింగ్ చేసి కార్యకర్తలకు తినిపించారు. జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు జిల్లెల వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల అధికారులతో ఎమ్మెల్యే నల్లమిల్లి సమీక్షా సమావేశం



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి ఎంపిడివో కార్యాలయంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పలువురు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గురువారం నియోజకవర్గంలోని అనపర్తి, బిక్కవోలు,రంగంపేట, పెదపూడి మండలాల ఎంపిడివో, పంచాయతీ రాజ్,ఆర్ డబ్ల్యు ఎస్, ఆర్ అండ్ బి శాఖల ఇంజనీరింగ్ అధికారులతో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సమావేశమై 15 వ ఆర్థిక సంఘం విధులతో అనపర్తి నియోజకవర్గంలో చేపట్టవలసిన పనులు,ఇతర కీలక విషయాల పై సమీక్ష నిర్వహించారు.

# రేపు సంపూర్ణ గీతా పారాయణం



**జహీరాబాద్,తెలుగు వెలుగు ప్రతినిధి జూలై 24:** ఈ నెల 26 న గీతాచార్య, గీతా ప్రబోధకులు స్వర్గీయ ఎన్నం రామకృష్ణ సంస్మరణ యుక్త ద్వితీయ ఆరాధన మహోత్సవం పట్టణంలోని పద్మశాలి భవన్ లో జరుగనున్నాయి. ఈ సందర్భంగా జహీరాబాద్, సదాశివపేట, వికారాబాద్, శంకర్పల్లి కి చెందిన ఆయన శిష్యగణం ఆరోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం వరకు సంపూర్ణ భగవద్గీత పారాయణం, కీర్తనలు జరుగుతాయి. శ్రీ ఎన్నం రామకృష్ణ గత నాలుగు దశబ్దాలుగా జిల్లాలోని పలు ప్రాంతాలలో భక్తులను చేరదీసి అక్షర దోషం లేకుండా భగవద్గీత ను చదివే విధంగా శిక్షణ ఇచ్చారు. ఆయన చేసిన సేవలకు గుర్తుగా గీతాచార్య, గీతా ప్రవీణ లాంటి బిరుదులు లభించాయి. 90 సంవత్సరాల వయసులో 2023 లో ఆయన శివైక్యం చెందారు.

# మానవత్వం పరిమళించే..

**• పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ఔదార్యం • కేటీఆర్ జన్మదిన సందర్భంగా తల సేమియా బాధితులకు రూ. 3 లక్షల చెక్కు అందజేత • ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని అభినందించిన కేటీఆర్ • సామాజిక సేవలను ఉధృతం చేయాలని కేటీఆర్ పిలుపు • ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిని అభినందించిన కేటీఆర్, మాజీ ఎంపీ కవిత • తెలంగాణ మార్గదర్శి కేటీఆర్ - ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి**






ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని ఈ విషయంలో పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి నిరూపించారని, తల సేమియాతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తుల సహాయార్థం తన జన్మదినాన్ని పురస్కరించుకొని మూడు లక్షల రూపాయలు చెక్కు తన చేతుల ద్వారా అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారకమరామారావు (కేటీఆర్) అభినందించారు. బిఆర్ఎస్ అధినేత కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ లో జరిగిన జన్మదిన వేడుకలకు మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా హాజరయ్యారు. కేటీఆర్ చేతుల మీదుగా 3లక్షల చెక్కును ఎమ్మెల్సి నవీన్ రెడ్డి తల సేమియా వ్యాధిగ్రస్తులకు చెక్కును అందజేశారు. మహబూబాబాద్ మాజీ ఎంపీ మాలోతు కవిత తదితరులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వెంట ఉన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎమ్మెల్సి నవీన్ రెడ్డిని అభినందిస్తు ఇలాంటి సామాజిక సేవ కార్యక్రమాలు ఎంతో సంతృప్తిని ఇస్తాయని ఆయన పేర్కొన్నారు. తల సేమియా వ్యాధిగ్రస్తులను సామాజికంగా ప్రతి ఒక్కరు ఏదో ఒక విధంగా ఆదుకోవాల్సిన అవసరం ఉందని కేటీఆర్ సూచించారు. తన జన్మదినం సందర్భంగా పెద్ద ఎత్తున సామాజిక సేవ కార్యక్రమాలు ఆర్థికంగా ఇతర రూపకంగా చేపట్టిన అభిమానులకు పార్టీ ప్రజాప్రతినిధులకు అందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వ్యాధి గ్రస్థులకు వైద్య సహాయర్థం ఉమ్మడి పాలమూరు జిల్లా తరఫున 3 లక్షల ఆర్థిక సాయాన్ని చెక్కు ద్వారా కేటీఆర్ చేతుల మీదుగా అందజేయడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని ఆయన తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు కేటీఆర్ ఎన్నో జరుపుకోవాలని రాష్ట్రానికి మార్గదర్శక నిలవాలని తెలంగాణ అభివృద్ధి విషయంలో ఒక దిక్సూచిగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. రాబోయేది తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన పేర్కొన్నారు. మాజీ ఎంపీ కవిత నవీన్ కుమార్ రెడ్డిని అభినందించారు..

# పూర్వ విద్యార్థులూ.. కదిలి రండి..

**• మేము సైతం.. అంటూ అడిగేయండి..**
**• అతి పురాతన చరిత్ర కలిగిన ఫరూక్ నగర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల..**
**• అందరం చెయ్యేస్తే అభివృద్ధి వెలుగులు..**
**• మనబడిని కాపాడుకుందాం..**
**• అక్షర చరిత్రకు ఆయువు పోదాం..**



అది స్వాతంత్ర సమరాన్ని చూసిన బడి... స్వాతంత్ర సమరయోధులను తయారు చేసిన బడి.. ఎందరో మేధావులు అక్షర యాత్రకు పునాదులు వేసిన విద్యాలయం.. నియోజకవర్గంలో తొలి దశలో నిర్మించబడిన అక్షరాల ఆలయం.. ఈ బడిలో చదివి ఉన్నతికి ఎదిగిన విద్యార్థులు ఎందరో ఉన్నారు.. వారంతా ఈరోజు వివిధ హోదాలలో ముందుకు సాగుతున్నారు.. వారందరికీ ఇదే పిలుపు.. మనబడి ని కాపాడుకుందాం.. మేము సైతం అంతకు ముందుకు కదిలి చేయి చేయి కలుపుదాం.. పూర్వ విద్యార్థులు గా మన బాధ్యతను నెరవేర్చుకుందాం..పదండి ముందుకు.. మన పాఠశాల పూర్వవైభవాన్ని అందుకోవాలంటే మనమంతా కలిసికట్టుగా ముందుకు రావాలి. ఒకరికొకరం తోడుగా ఉండి ఉడతా భక్తితో సాయం చేసుకోగలిగితే ఈ పాఠశాల బాగుపడుతుంది. ఇప్పటికే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గాని, ఎన్జీవో సంస్థలు గాని తమ వంతు సాయాన్ని అందించి పాఠశాలకు తక్షణం అవసరమైన ప్రగతి సేవలు అందిస్తున్నారు. పూర్వ విద్యార్థులుగా మనం కూడా ఒక అడుగు ముందుకు వేస్తే ఈ సేవలు మరింత విస్తృతం అవుతాయి. పాఠశాల ప్రగతి దిశగా పరుగులు పెడుతుంది. మనం చేసే ఈ సాయం చరిత్రలో నిలిచిపోతుంది. పూర్వ విద్యార్థులుగా మనం చదివిన పాఠశాల రుణం తీర్చుకునే అవకాశం మనకు కలుగుతుంది. కాబట్టి విద్యార్థులు ముందుకు రండి. మన అక్షరాల దేవాలయాన్ని కలిసి బాగు చేసుకుందాం.. జట్టుగా కాపాడుకుందాం..మేము సైతం పేరిట ఏర్పాటు అవుతున్న పూర్వ విద్యార్థుల జట్టులో చేరాలనుకునే పూర్వ విద్యార్థులు కింది నెంబర్లను సంప్రదించండి. 9666673155, 8008573907

## రూ.2.90కోట్ల నిధులతో అభివృద్ధి పనులు

**• ప్రారంభించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**








**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ గురువారం అశ్వారావుపేట మండలంలో పర్యటించి రూ. 2.90కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించారు. మండలంలో 11 సీసీ రోడ్లు, ఒక ఎంపిపిఎస్ స్కూల్ ప్రహరీ నిర్మాణం పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ళలోకి లబ్ధిదారులతో కలిపి గృహప్రవేశం చేశారు. ఉసిర్లగుడెంలో నిర్మించిన ఓ పాఠశాల భవనం, కన్నాయిగూడెం లో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలను ఎమ్మెల్యే జారే ప్రారంభించారు. మండలంలో ఒకేరోజు రెండు కోట్ల 90 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభించడం సంతోషంగా ఉందన్న ఎమ్మెల్యే జారే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తున్నామని, నియోజకవర్గాన్ని ఇంకా చాలా అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చి వారి కళ్ళలో ఆనందం చూస్తున్నామని, సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని, అర్హులైన లబ్ధిదారులకు విద్యుత్తు ఉచితంగా ఇస్తున్నామని,మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యాన్ని కల్పించామని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి బాటల వైపు నడిపిస్తూ అశ్వరావుపేట నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మోడల్ గా చూపిస్తానన్నారు. అనంతరం అనారోగ్యంతో ఉన్న కుటుంబాలను పరామర్శించి వారికి ఆర్థిక సాయం చేసి, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు అశ్వరావుపేట పేటమాలపల్లి ప్రభుత్వ పాఠశాల పరిశీలించి నీరు నిల్వ ఉండకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా పారిశుద్ధ్య పనులు యుద్ధ ప్రాతిపదిన చేస్తూ ఉండాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు..

## ఘనంగా కె.టి.ఆర్ జన్మదిన వేడుకలు.. విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేసిన ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం..



**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి జూలై 24:** బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు జన్మదినం సందర్భంగా మొగుడంపల్లి మండల కేంద్రంలో ఈ రోజు జరిగిన కార్యక్రమంలో వై.నరోత్తం పాల్గొని పార్టీ నాయకులతో కలిసి జన్మదిన కేక్ ను కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకోవడం జరిగింది, మరియు గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో బీఆర్ఎస్ నాయకులు శికారి గోపాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు వై.నరోత్తం గారిచే పరీక్ష ప్యాడ్ లను పంపిణీ చేయడం జరిగింది,ఈ సందర్భంగా వై.నరోత్తం మాట్లాడుతూ కేటీఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ రాష్టానికి బీఆర్ఎస్ పార్టీ ఎంతో అవసరమని అన్నారు, పాఠశాలలో మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదిగి అటు తల్లిదండ్రులకు గురువులకు గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు,ఈ కార్యక్రమంలో నాయకులు శికారి గోపాల్,బి.రాములు, కె.వెంకట్,చల్లా శ్రీనివాస్ రెడ్డి,యం.జైపాల్,జేట్టప్ప, కృపాకర్,శికారి శ్రీనివాస్, విఠల్,బాల్ రాజ్,బి.దిలీప్, జి.విజయ్,నాగన్న,సంతోష్,నర్సింలు,రాజు,అంజన్న,అనంత్ రామ్,సంజీవ్,పాఠశాల హెచ్.యం.యం.డి.మక్సూద్ అలీ,టీచర్ ధన్ రాజ్, తదితరులు పాల్గొన్నారు



## ఆత్మీయ జర్నలిస్టుల మధ్యన షాద్ నగర్ పోలీస్ నిఘా కృష్ణ జన్మదిన వేడుకలు





యువ జర్నలిస్ట్, పోలీస్ నిఘా యువ పాత్రికేయులు క్రిష్ణ (క్రిష్) జన్మదిన వేడుకలు సీనియర్ ఆత్మీయ జర్నలిస్ట్ ల మధ్యన ఘనంగా జరుపుకుపున్నారు. సీనియర్ జర్నలిస్ట్ లు మాట్లాడుతూ.. ప్రతి రోజు సరికొత్త వార్త కథనాలతో ముందుకు వెళున్న శ్రేయోభిలాషి కృష్ణ ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకుంటూ, జర్నలిస్ట్ గా మరింతగా ముందుకు సాగాలని, ప్రజలకు,ప్రభుత్వాలకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడాలని, అందుకు భగవంతుడు మరింత ఆశీర్వదించాలని కోరుకున్నారు. ఈ జన్మదిన వేడుకలలో సీనియర్ జర్నలిస్ట్ లు కేపీ, రంగన్న, సంజయ్, శరత్ కుమార్, సరాపు రమేష్, రమేష్, రాఘవేందర్, నర్సింహా రెడ్డి, రాకేష్ ,భైరమోని మహేష్, ఇక్బాల్, వారణాసి జగన్, రవితేజ, బాలు(ఎస్బి) పాల్గొన్నారు..


## ప్రభుత్వ వైఫల్యాలు కప్పిపుచ్చడానికే డైవర్షన్ రాజకీయాలు: మాజీ ఎమ్మెల్యే “సత్తి “



**తెలుగు - వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి):** కూటమి ప్రభుత్వ వైఫల్యాలు కప్పిపుచ్చుకోవడానికి వైసిపి నేతలను అక్రమ కేసుల్లో ఇరికించి డైవర్షన్ రాజకీయా లకు పాల్పడుతున్నారని అనపర్తి నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి విమర్శించారు.గురువారం అనపర్తి వైసిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పైన పెట్టిన కేసు పూర్తిగా నిరాధారమని ఈ కేసు రాజకీయ కక్ష సాధింపు కుట్రలో భాగమేనని తెలిపారు.ప్రజల దృష్టి మళ్ళించేఃదుకే సిట్ ను రాజకీయ కక్షలకు ఆయుధంగా వాడుకుంటున్నారనీ మాజీ ఎమ్మెల్యే సత్తి ఆరోపించారు.ఇచ్చిన హామీలు అమలు చేయలేమని స్వయంగా మంత్రులే చెప్పడం విడ్డూరంగా ఉందని సత్తి సూర్యనారాయణ రెడ్డి ఎద్దేవా చేశారు.ప్రభుత్వ వైఫల్యాలు కప్పిపుచ్చుకోవడానికి వైసిపి శ్రేణుల పై చేస్తున్న కుట్రలు, అరెస్టులు, దాడులకు భయపడేది లేదని స్పష్టం చేశారు.వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి ప్రజల్లో రోజు రోజుకు పెరుగుతున్న ఆదరణ చూసి కూటమి నేతలు తట్టుకోలేక పోతున్నారంటూ మాజీ ఎమ్మెల్యే సత్తి విమర్శలు గుప్పించారు.

## కదిలింది అమ్మవారి పల్లకి...

**• రైతు కాలనీ కోటమ్మ మైసమ్మ ఆలయంలో వేడుకలు..**
**• అమావాస్య సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణం..**
**• భజనలు, పాటలతో మహిళా భక్తుల సందడి.. అన్నదానం**



భారీగా తరలివచ్చిన మహిళల భజనలు.. ఆధ్యాత్మిక గీతాలు.. అర్చకుల మంత్రోచ్ఛారణల మధ్య పట్టణంలోని రైతు కాలనీలో గల కోట మైసమ్మ ఆలయంలో పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. అమావాస్యను పురస్కరించుకొని అమ్మవారి పల్లకి సేవను నిర్వహించగా భక్తులు భజనలు మధ్య భారీ ఊరేగింపును నిర్వహించారు. కాలనీ వాసులతో పాటు ఇతర ప్రాంతాల్లో నుంచి కూడా భక్తులు భారీగా తరలివచ్చారు. దేనితో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక ప్రాంగణంగా మారిపోయింది. ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రదీప్ తరలివచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులతో పాటు కాలనీ ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# అమాయకుల పట్టా భూమిలో దౌర్జన్యంగా నిర్మాణం

● నష్కల్‌ల్లో వెలుగుచూసిన అమానుష సంఘటన ● అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం ● ఉన్నోడికి ఒక న్యాయం లేనోడికి మరో న్యాయమా ● అధికారులు బాధితునికి న్యాయం చేస్తారా అధికార పార్టీ నాయకునికి న్యాయం చేస్తారా ప్రజల్లో ఉత్కంఠన







**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 23:** తెలుగు వెలుగు :అధికార పార్టీలో ఉన్నాను, పైగా మాజీ ఎంపిటిసి భర్తను నన్ను ఆపేది ఎవరు అనేలా ప్రవర్తిస్తున్నాడు నష్కల్ గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి భర్త. బాధితుడు మిరియానం రాజు తెలిపిన వివరాల ప్రకారం పరిగి మండలం, నష్కల్ గ్రామా రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 107లో నస్కల్ నుండి పరిగి వెళ్ళే ప్రధాన రోడ్డు పక్కన గల తన భూమిలో మాజీ ఎంపిటిసి భర్త దౌర్జన్యంగా 84 గజాలలో ఇంటి నిర్మాణ పనులు చేస్తున్నాడని గత గురువారం 17 తేదీన పరిగి పోలీసులకు పిర్యాదు చేశాడు. పోలీసులకు పిర్యాదు చేసిన అధికార పార్టీలో ఉన్న సదురు నాయకుడు ఆపలేదు. సెలవు దినాల్లో రాత్రికి రాత్రే పిల్లర్లు నిర్మించాడు. దాంతో చేసేదిలేక పరిగి మున్సిపల్ ల్లో కూడా పిర్యాదు చేశాడు. ఎక్కడ పిర్యాదు చేసిన పనులు మాత్రం ఇప్పటికి ఆపడం లేదని, ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఈమద్యే నష్కల్ గ్రామం పరిగి మున్సిపల్ ల్లో విలీనం అయ్యింది. మున్సిపల్ నిబంధనల ప్రకారం సదురు ప్లాట్ కు రిజిస్ట్రేషన్ డాక్యుమెట్లు ఉంటేనే మున్సిపల్ నుండి అనుమతులు ఇవ్వాలి. కానీ ఇక్కడ ఎలాంటి రిజిస్ట్రేషన్ డాక్యుమెట్లు, మున్సిపల్ అధికారుల నుండి అనుమతులు లేకపోయినా నిర్మాణం జరుగుతుంది. అయినా కూడా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని అధికారుల తీరు పట్ల బాధితుడు రాజు అసహనం వ్యక్తం చేస్తున్నాడు.పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు బాధితుడు రాజు నా పట్టా భూమిలో దౌర్జన్యంగా ఇంటి నిర్మాణం చేపడుతున్నాడని మా గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి భర్త వెంకటేష్ పైన గత 17వ తేదీ గురువారం నాడు పరిగి పోలీసులకు పిర్యాదు చేయడం జరిగింది. అయినా కూడా పోలీసులు సరైన రీతిలో స్పందించలేదు. కనీసం పనులు ఆపే ప్రయత్నం కూడా చేయలేదు. దాంతో చేసేది లేక మున్సిపల్ కార్యాలయంలో పిర్యాదు చేయడం జరిగింది. అనుమతులు లేని అక్రమ నిర్మాణాన్ని ఆపాలని మున్సిపల్ కమిషనర్ కు మొరపెట్టుకున్నా ఎలాంటి ప్రయోజనం లేదు. గత ఆదివారం మరుసటి రోజు బోనాల పండుగ సందర్భంగా వరుసగా రెండు రోజులు ప్రభుత్వ సెలవులు రావడంతో రాత్రికి రాత్రే అక్రమంగా పిల్లర్లు నిర్మించారు. ఇప్పటికి కూడా పనులు కొనసుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. కావున ఇప్పటికైనా పుర్తి విచారణ చేసి నాకు న్యాయం చేయాలి.అనుమతులు లేకుండా నిర్మాణం చేస్తే చర్యలు కమిషనర్ వెంకటయ్య నష్కల్ గ్రామం ప్రస్తుతం పరిగి మున్సిపల్ పరిధిలో ఉన్నది. కావున ఈ గ్రామంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన మున్సిపల్ అనుమతులు తప్పనిసరి. కావున అనుమతులు లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాము. నష్కల్ ఇంటి నిర్మాణంపై పిర్యాదు అందింది. వెంటనే పనులు నిలిపివేయాలని తెలుపడం జరిగింది. అలా కాకుండా నిర్మాణం చేపడితే అవతల వ్యక్తి ఎవరైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటాము.

---

# అర్హత కలిగిన అభ్యర్థులు లిస్టులను సరిచూసుకొని ఏమైన అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి

● జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక దేవి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 24 తెలుగు వెలుగు** :వికారాబాద్ జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న అకౌంటెంట్, ఏఎన్ఎం పోస్టులకు అర్హత కలిగిన అభ్యర్థులను ధరఖాస్తు చేసుకోవాల్సిందిగా తేది: 12.06.2025 న పత్రికా ప్రకటన ఇవ్వడం జరిగింది.పై పత్రికా ప్రకటన ఆధారంగా అర్హతలు కలిగిన మహిళ అభ్యర్థులు పై పోస్టులకు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. అట్టి దరఖాస్తులను పరిశీలించి అర్హత కలిగిన అభ్యర్థులలో మెరిట్ రోస్టర్ ఆధారంగా 1:3 లిస్టులను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో నోటీస్ బోర్డ్ పై ప్రదర్శించడం జరిగింది. కావున దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఆ లిస్టులను సరిచూసుకొని ఏమైనా అభ్యంతరాలు ఉంటే తేది: 26.07.2025 సాయంత్రం 4 గంటల వరకు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం, వికారాబాద్ లో సమర్పించాలని జిల్లా విద్యా శాఖాదికారిణి ఒక ప్రకటనలో తెలిపారు.

# కేటీర్ నిండు నూరేండ్లు సుఖ సంతోషాలతో ఉండాలి

● మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 24 తెలుగు వెలుగు** :గురువారం బి ఆర్ స్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్ పుట్టినరోజును విద్యార్థులు, బి ఆర్ స్ పార్టీ నాయకుల సమక్షంలో ఘనంగా జరుపుకున్న వికారాబాద్ జిల్లా బి ఆర్ స్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వికారాబాద్ పట్టణ బి ఆర్ స్ పార్టీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, వికారాబాద్ మండల బి ఆర్ స్ పార్టీ అధ్యక్షులు నారేగూడెం మహిపాల్ రెడ్డిఆధ్వర్యంలో వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యజ్ఞ ఫౌండేషన్ లో విద్యార్థులు,బి ఆర్ స్ పార్టీ నాయకుల సమక్షంలో కేటీర్ పుట్టినరోజు కేక్ కట్ చేసి అనంతరం విద్యార్థులకు భోజనం వడ్డించారు.ఈ సందర్భంగా ఆయన కేటీర్ నిండు నూరేండ్లు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం వికారాబాద్ మునిసిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# అభినందన పూర్వక ధూప దీప నివేదన అర్చక సమ్మేళనం

● ప్రతి ధూప దీప నైవేద్య అర్చకునికి దేవాదాయ శాఖ ద్వారా అందించే పథకాలను సద్వినియోగపరిచే విధంగా ఒక కార్యాచరణను రూపొందించుచున్నాము ● తిరునగరి వెంకటాద్రి స్వామి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి




**కరీంనగర్ జిల్లా ప్రతినిధి 24 జూలై (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ ధూప దీప నైవేద్య అర్చకుల అభినందన పూర్వక ఆత్మీయ సమ్మేళనం తెలంగాణ సారస్వత పరిషత్ భవనంలో అత్యంత కోలాహలం గా జరిగినది. ఈ కార్యక్రమానికి వివిధ జిల్లాల అధ్యక్ష కార్యవర్గ సబ్యులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హాజరు అయినారు . మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభం అయిన ఈ అర్చక సమ్మేళనం ఆద్యంతం ఉత్సాహం గా సాగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సంఘం అభ్యర్థనను మన్నించి గౌరవ దేవాదాయ శాఖ కమిషనర్ గారు వెంకట రావు గారు హాజరు అయి దూప దీప నైవేద్య అర్చకులకు ప్రభుత్వం ద్వారా అందే పథకాల గురించి వివరిస్తూ ప్రతి అర్చకునకు పథకాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా సంఘాలు మారుమూల అర్చకులకు కూడా ఈ పథకాల గురించి వివరించాలని తెలియ జేశారు తెలంగాణ ప్రభుత్వం దేవాదాయ శాఖ మంత్రి గారు కొండా సురేఖ గారు ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ ప్రత్యేక దృష్టి సారించారని అర్చక ఉద్యోగులతో పాటు డి డి యన్ అర్చకులకు మేలు జరిగేలా నావంతు కృషి చేస్తానని తెలియ జేశారు దేవాలయాలలో వివాదాలకు తావులేకుండా అర్చకులు తమ విధులు నిర్వహించుకోవాలని సూచన చేశారు అనంతరం జరిగిన కార్యక్రమం లో రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవ శర్మ గారు వివిధ జిల్లాల అధ్యక్షుల ను ఉద్దేశించి మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన చండీ కుబేర పాశుపత యాగం విజయ వంతం అయినదని ప్రకటించారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవజ్జుల ప్రసాద్ శర్మ మాట్లాడుతూ జిల్లా సంఘాల అధ్యక్ష కార్యదర్శి లు నిరంతరం అర్చకుల తో సత్సంబంధాలు సత్సంబంధాలు కలిగి ఉండాలని అర్చకులకు ఎటువంటి ఇబ్బంది కలిగినా మేము ఉన్నామనే ధైర్యాన్ని కలిగించాలని కోరారు సంవత్సరం లో ఒక్క సారైనా జిల్లా కేంద్రాలలో డి డి యన్ అర్చక సంఘం ద్వారా స్థానిక ప్రజల అభీష్టానికి అనుగుణంగా యజ్ఞయాగాది క్రతువులు నిర్వహించి దూప దీప నైవేద్య అర్చక ఖ్యాతిని పెంపొందించి ప్రజల మనస్సుల ను చూరగొనలని సూచన చేశారు. మరొక ప్రధాన కార్యదర్శి తిరునగరి వెంకటాద్రి స్వామి మాట్లాడుతూ డి డి యన్,అర్చకుల సమస్యలు బాధలు డి డి యన్ అర్చక వృత్తి నిర్వహించే వారికే తెలుస్తాయని నెలనెల వేల రూపాయల జీతం తో కుటుంబ జీవనం సాగించే వారికి అర్థం కాదని డి డి యన్ అర్చక సమస్యల పై పూర్తి అవగాహన లేకుండా సామాన్య అర్చకులకు ఏదో మేలు చేస్తున్నట్లుగా నటిస్తూ కొంతమంది అర్చక సమాఖ్య పెద్దలు వ్యవహరిస్తున్నారని ధైర్యం ఉంటే వారి ఉద్యోగానికి రాజీనామా చేసి దూప దీప నైవేద్య అర్చకునిగా జీవనం సాగించాలని హితవు పలికారు .అనంతరం చండీ కుబేర పాశుపత యాగం విజయ వంతం కొరకు కృషి చేసిన వివిధ జిల్లాల కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలుపుతూ రాష్ట్ర సంఘం తరుపున ప్రశంస పత్రాలు అందించారు రాష్ట్ర సంఘం పెద్దలుగా కోశాధికారి నందనం హరికిషన్ ,గౌరవ సలహా దారులు డాక్టర్ రామలింగేశ్వర శర్మ ,లక్ష్మీ నరసయ్య శర్మ రాష్ట్ర అధికార ప్రతి నిధులు తిరుక్కోవల్లూర్ శ్రీనివాసమూర్తి, మరింగంటీ భార్గవ చార్యులు క్రమశిక్షణ సంఘం సబ్యులు ఓరుగంటి మాధవ రావు కర్నె సాంబయ్య ,సరస్వతి భట్ల శ్రీధర్ శర్మ , రాష్ట్ర ఉపాధ్యక్షులు ,సహాయ కార్య దర్శి లు ప్రచార కార్యదర్శి లు వివిధ జిల్లాల అధ్యక్షులు చలివే దుల రాజేశ్వర శర్మ , వఝుల శిరీష్ శర్మ , కృష్ణ మా చర్యలు , పగుడిమర్రి ప్రసాద్ శర్మ, బస్మంగి శంకరయ్య, అడవయ్య స్వామి, చంద్ర శేఖర్ స్వామి , వెంకట రమణా చర్యలు గణేష్ సిద్ధాంతి , జ్ఞానేశ్వర్ ,మహేష్ ,సుబ్రమణ్య శర్మ ,లక్ష్మి కాంతా చార్యులు, పాటి మెట్ల శివ ప్రసాద్ మరియు ఇతర జిల్లాల అధ్య క్ష కార్యదర్శి కార్యవర్గ అర్చక మిత్రులు పాల్గొన్నారు

---

# పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి అక్రమ అరెస్టుపై శ్రీకాళహస్తిలో నిరసన




**శ్రీకాళహస్తి జులై 24 :** రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిధున్ రెడ్డి అక్రమ అరెస్టు నిరసిస్తూ శ్రీకాళహస్తి పట్టణం, గాలిగోపురం వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నల్ల జెండాలతో నిరసన తెలియజేశారు మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి అక్రమ అరెస్టు ని తీవ్రంగా ఖండిస్తున్నాను. మంచి మనిషి రాష్ట్ర అభివృద్ధి కొరకు ఢిల్లీలో చక్రం తిప్పుతూ జగనన్న తమ్ముడిగా రాష్ట్ర అభివృద్ధి కొరకు కృషి చేస్తున్న మనిషిని తమ రాజకీయ లబ్ధి కోసం అరెస్టు చేయడం దారుణం.కూటమి కక్ష పూర్విత రాజకీయాలు ఎల్లకాలం సాగవుదేవస్థానం మాజీ చైర్మన్ అంజూరూ తారక శ్రీనివాసులు,ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నాం వాసుదేవ నాయుడు, ఏర్పేడు మండల ఇంచార్జ్ గున్నేరీ కిషోర్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ భాష,ఏర్పేడు మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్, తొట్టంబేడు మండల అధ్యక్షుడు కోగిల సుబ్రహ్మణ్యం, శ్రీకాళహస్తి నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫరీద్,మున్నా రాయల్,జయ శ్యామ్ రాయల్, కంఠ ఉదయ్ కుమార్,మస్తాన్,యువజన విభాగం అధ్యక్షులు శ్రీవారి సురేష్,కోలూరు హరినాయుడు, ఆశ కిరణ్,పులి రామచంద్ర,ఫజల్,అస్లాం,వయ్యాల మనోహర్ రెడ్డి,భాస్కర్ ముదిరాజ్, రామచంద్రారెడ్డి, గంగాధరం,కొత్తపాటి శ్రీనివాస్ రెడ్డి,మస్తాన్,శివ కుమార్ యాదవ్,బాలిశెట్టి శేఖర్,పసల కృష్ణయ్య,మొద్దుమూడి రవి, ఇలగనూరు నాగరాజ్, చెంచయ్య నాయుడు, అంకయ్య,గిరిధర్ రెడ్డి,శ్రీరాముల రెడ్డి,కాణిపాకం సురేష్,గపూర్ భాష, షర్మిల ఠాగూర్,జూమ్లేష, డాక్టర్ శంకర్, నారాయణ, ఆరిఫ్, మా బాషా, యుగంధర్ రెడ్డి,పెరుమాల చౌదరి, జీవీకే రెడ్డి,అప్పిని సుధాకర్,బాబు, సుబ్రహ్మణ్యం,ముని కుమార్,గౌస్ బాషా, ప్రసాద్,ప్రసాద్ నాయుడు, కామి వెంకటేశ్వర్లు,మంచు సురేఖ,జై కృష్ణారెడ్డి,సుధాకర్ రెడ్డి, నరేంద్ర, మోహన్ రెడ్డి, రాజా, లోకనాథ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, పుల్లయ్య,చంగల్రాయలు , ప్రభు,చిన్న,మని రాజు,ఆర్ట మణి,కలివేలయ్య, కృష్ణారెడ్డి, రామ్మూర్తి, అట్ల రమేష్,ఇలియాజ్, నాగార్జున రెడ్డి,మునరత్నం రెడ్డి, కరిముల్లా, ముని కృష్ణారెడ్డి, రాజేంద్ర,చెంచయ్య నాయుడు, ఊరందూరు రంగయ్య,సాయి, యాకోబ్,సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మండలంలో సెంట్రలైజ్డ్ ఆటోమేషన్ కిచెన్‌లను ఏర్పాటు చేస్తాం

**● జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**● సికే దిన్నె, జే.కొత్తపల్లె జెడ్పి హైస్కూల్ సెంట్రలైజ్డ్ ఆటోమేషన్ కిచెన్ ఏర్పాట్ల పరిశీలన**



**కడప జూలై 24 :-** రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద ఏర్పాటు చేస్తున్న ఆటోమేషన్ కిచెన్ (మోడల్ కిచెన్) లను జిల్లాలోని అన్ని మండలాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.గురువారం చింతకొమ్మ దిన్నె మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, జె. కొత్తపల్లె ఉన్నత పాఠశాలలలో జరుగుతున్న సెంట్రలైజ్డ్ ఆటోమేషన్ కిచెన్ హాల్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.చింతకొమ్మ దిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జె. కొత్తపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లలో సెంట్రలైజ్డ్ ఆటోమేషన్ ఆఫ్ కిచెన్స్ (మోడల్ కిచెన్) భవన నిర్మాణ పనులను పరిశీలించి సంబందిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వంట నిర్వాహకులతో మాట్లాడారు. ప్రస్తుతం నిర్వహణలో ఉన్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం నిర్వాహణ ఎలా సాగుతోందని అడుగుతూ.. ఇంజనీరింగ్ అధికారులకు మోడల్ కిచెన్ నిర్మాణ పనులపై పలు సూచనలు ఇచ్చారు. సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ హాలు నిర్మాణ పనుల్లో వినియోగిస్తున్న మెటీరియల్, పరిసరాలను క్షున్నంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ సంబందిత అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రానికే ఆదర్శంగా జిల్లాలో నిర్మిస్తున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ హాళ్లను.. జిల్లాలోని అన్ని మండలాల్లో ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఇప్పటికే.. జిల్లా కేంద్రంలోని కదా మున్సిపల్ మెయిన్స్ హైస్కూలులో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ మోడల్ కిచెన్ ద్వారా నగర పరిధిలోని పలు పాఠశాలలకు సరైన సమయమికోడొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం సరఫరా చేయడం జరుగుతోందన్నారు.ఈ కార్యక్రమంలో కడప ఆర్టీవో జాన్ ఇర్విన్, ఆగ్రోస్ డిఎం, సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్స్ నోడల్ అధికారి జోయల్ విజయ్ కుమార్, హౌసింగ్ పీడి రాజరత్నం, సికె దిన్నె తహసిల్దార్ నాగేశ్వరరావు, డీఈవో శంశుద్దిన్, ఏపీఎస్పీడిసిఎల్, ఆర్డబ్ల్యూఎస్, పీఆర్, ఎస్ఎస్ఏ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, ఎంఇఓ, ఆయా పాఠశాలల హెచ్ఎం, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పి-4 పథకంపై అధికారులు దృష్టి సారించండి: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

**కడప జులై 24 :-** జిల్లాలో ప్రజలు, ప్రభుత్వం, దాతల భాగస్వామ్యంతో కూడిన పీ-4 పథకానికి సంబంధించినిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం బంగారు కుటుంబాల మ్యాపింగ్ ప్రక్రియను అధికారులు ప్రత్యేక శ్రద్ధతో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులకు సూచించారు.గురువారం రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో.. పలు అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక కాలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు జేసి అదితి సింగ్ తో కలసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి హాజరయ్యారు. వీసీ ద్వారా..రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కావేటి విజయానంద్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జీరో పావర్టీ,పీ4 పాలసీ,గ్రామ సభలు,జనాభా నిర్వహణ వంటి అంశాలపై జిల్లా కలెక్టర్లు చొరవ చూపాలన్నారు.విద్యుత్,ఉచిత ఇసుక పంపిణీ,హౌసింగ్ వంటి ప్రభుత్వ పథకాలు సేవలపై ఐ వి ఆర్ ఎస్, ద్వారా ప్రజల నుంచి సేకరిస్తున్న ప్రజాస్పందనపై ఆయా జిల్లాల వారిగా సమీక్షలు చేసి పాజిటివ్ పర్సెప్షన్ పెంచాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు.జిల్లాలలో పారిశ్రామిక అభివృద్ధి కి అవరోధాలు రాకుండా అందుకు సంబంధించిన ఎన్ ఓ సిలు,ఇతర రెవెన్యూ అంశాలలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. గ్రామ సభల్లో గ్రేజింగ్ భూములపై తీర్మానాలు చేసి సంబంధిత శాఖలకు పంపాలన్నారు.వీసి అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ....ప్రభుత్వ పథకాలు సేవలు అందించడంలో ప్రజల నుంచి సానుకూలత పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ సేవలు సంతృప్త స్థాయిలో ప్రజలకు అందేలా అన్ని శాఖల జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతతో అమలు చేస్తున్న జీరో పావర్టీ, పీ4పాలసీ, బంగారుకుటుంబాలు, మార్గదర్శులు,గ్రామ సభలు,జనాభా నిర్వహణ వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. డి ఆర్ వో విశ్వేశ్వర నాయుడు,సీపీవో హజరతయ్య, కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి,జెడ్పీ డిప్యూటీ సీఈవో సుబ్రమణ్యం,గనుల శాఖ డిడి శ్రీ వేంకట సాయి వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆగష్టు 3న జరిగే బహుజన ప్రజాప్రతినిధుల సన్మాన కార్యక్రమంను జయప్రదం చేయండి: డా. పోతుల నాగరాజు



**అనంతపురం జులై 24:-** అనంతపురం ప్రెస్ క్లబ్ నందు బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షులు చంద్రచెర్ల హరి, జై భీమ్ సేన పార్టీ, నాయకులు నరేష్ ఆధ్వర్యంలో పోస్టర్ విడుదల చేయడం జరిగింది.ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కులాల వారీగా జనాభా లెక్కలు చేపట్టాలని కేంద్రం తీసుకోన్న నిర్ణయం కు స్వాగతం పలుకుతూ, ఈ డిమాండ్ సాధన కోసం గళం విప్పిన రాజకీయ పార్టీ ల నేతలను, ప్రజా సంఘాల, కుల సంఘాల, మీడియా, కళాకారుల ప్రతినిధులను, బహుజన ప్రజాప్రతినిధులను ఆహ్వానించి సత్కరించాలని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి మరియు రిజర్వేషన్ల ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు ఈ కార్యక్రమంను అనంతపురం జిల్లా కేంద్రంలో ఆగష్టు 3 న నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంను జయప్రదం చేయాలని పిలుపు నిస్తూ, 56%శాతం ఉన్న BCలకు చట్ట సభ లలోను, విద్య ఉద్యోగాలలోనూ,, స్థానిక సంస్థ లలోను, ప్రయివేటు, కార్పొరేట్ రంగాలలోను 44% శాతం రిజర్వేషన్ల సాధన కోసం మద్దతు తెలపాలని అభ్యర్థిస్తూ, నాయకులు పోస్టర్ విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో RPS నాయకులు కిష్ట, ధండు కేశవ్, REF నాయకులు మహేష్,వాల్మీకి సంఘ నాయకులు బుల్లెట్ లింగమయ్య, చిన్న, కుళ్లాయమ్మ, నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రమైన, ఆరోగ్యకర తిరుపతి సాధనే లక్ష్యం: కమిషనర్ ఎన్.మౌర్య




**తిరుపతి జులై 24:-** పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన తిరుపతి సాధనే లక్ష్యంగా పనిచేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. నగరంలోని ప్రతి ఇంటి వద్ద చెత్త వేరు చేసి ఇవ్వడంపై ప్రజలకు అవగాహన కల్పించేలా ఐ.టి.సి. తరపున అకాడమీ ఆఫ్ గాంధీయన్ స్టడీస్ (ఏ.జి.ఎస్.) స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు గురువారం కమిషనర్ తో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్త వేర్వేరుగా చేసి ఇస్తే కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా ఐ.టి.సి. వారి సహకారంతో అకాడమీ ఆఫ్ గాంధీయన్ స్టడీస్ స్వచ్ఛంద సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నామని తెలిపారు. వ్యర్థాలను విభజన చేసేలా ప్రజలను ప్రోత్సహించి, ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన తిరుపతిని సాధించడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యమని అన్నారు. అలాగే రీసైక్లింగ్ చేయడం, హోమ్ కంపోస్ట్ చేయడం వంటి వాటిపై కూడా ప్రజలకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఐ.టి.సి. కంపెనీ వారి సి.ఎస్.ఆర్. ప్రాజెక్ట్ కింద ఈ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. కావున నగర ప్రజలు ఏ.జి.ఎస్. ప్రతినిధులకు సహకరించాలని కోరారు. అకాడమీ ఆఫ్ గాంధీయన్ స్టడీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గోపాలకృష్ణ మూర్తి తో నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ఏజీఎస్ ప్రాంతీయ సమన్వయకర్త కుమారి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం మల్లన్న ఆలయానికి 27రోజుల్లో రూ.4.17కోట్ల ఆదాయం..!

**శ్రీశైలం జులై 24:** భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారి హుండీలను దేవస్థానం అధికారులను గురువారం లెక్కించారు. ఈ సందర్భంగా రూ.4.17 కోట్ల ఆదాయం నగదు రూపేణ ఆదాయం సమకూరిందని ఈవో శ్రీనివాసరావు తెలిపారు. ఈ ఆదాయం గత 27 రోజుల్లో భక్తులు (జూన్ 27 నుంచి జులై 23 వరకు) సమర్పించిన హుండీల ద్వారా రూ.4,17,61,215 ఆదాయం వచ్చిందని పేర్కొన్నారు. అలాగే, 225 గ్రాముల 600 మిల్లీగ్రాముల బంగారు, 11 కిలోలకుపైగా వెండిని భక్తులు కానుకల రూపంలో సమర్పించారన్నారు.అలాగే 475 యూఎస్ డాలర్లు, 70 యూఏఈ దిర్హమ్స్, 1300 ఓమన్ బైసా, 155 కెనడియన్ డాలర్స్, 305 ఆస్ట్రేలియన్ డాలర్లు, 40 ఇంగ్లాండ్ పౌండ్స్, 5 సింగపూర్ డాలర్స్, 50 న్యూజిలాండ్ డాలర్స్, 5 స్కాట్లాండ్ పౌండ్స్, 30 ఈ-రోస్, ఒకటి సౌదీ రియాల్స్, 51 ఖతర్ రియాల్స్, ఒకటి మలేషియా రింగిట్స్, 200 ఇథియోపియన్ బిర్, 220 శ్రీలంక డాలర్లు, 160 నేపాల్ రూపాయలు వచ్చినట్లు వివరించారు. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘా మధ్య హుండీలను లెక్కించినట్లు ఈవో వివరించారు. కార్యక్రమంలో ఏఈవో ఆర్ రమణమ్మతో పాటు పలు విభాగాల అధికారులు, సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.



## వైభవంగా చౌడేశ్వరి దేవి జన్మదిన వేడుకలు



**రాజంపేట జూలై 24:-** రాజంపేట మండలం కడప చెన్నై ప్రధాన రహదారి ప్రక్కన బోయినపల్లి గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రోహిత్ శర్మ వేకువజాము నుంచే అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అష్టలక్ష్మి, దుర్గ ,శ్రీ చౌడేశ్వరి నిత్య పూజ, గణపతి పూజ ,కలిశారాధన, కుంకుమార్చన, ఊంజల్ సేవ, పల్లకి సేవ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో కొలువు తెరిచి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మధ్యాహ్నం సమయంలో భక్తులందరికీ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బోయినపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటింటికి చంద్రబాబు మోసం

**- రికాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో**



**తిరుపతి జులై 24:-** నియోజకవర్గం ఉత్తరం మండలం నందు 50వ వార్డు నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఇంటింటికి రికాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో కార్యక్రమంలో తిరుపతి నియోజకవర్గ సమన్వయకర్త భూమన అభినయ్ పాల్గొని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆదం రాధాకృష్ణ రెడ్డి, బోకం అనిల్, జయచంద్ర రెడ్డి, కుప్పయ్య, రమేష్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, రాజేంద్ర రెడ్డి, యువరాజ్, రమణ యాదవ్, సుజిత్, ఇరగమ్మ, చెంగల్ రాయల్, సిద్దయ్య తదితర నాయకులు పాల్గొన్నారు

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఉమ్మడి జిల్లా జిఎస్టి జాయింట్ కమిషనర్ నీరజ



**నంద్యాల జులై 24:** ఉమ్మడి జిల్లా జిఎస్టి జాయింట్ కమిషనర్ నీరజ గురువారం నంద్యాల కలెక్టరేట్ లోని చాంబర్లో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలు చేయాల్సిన జిఎస్టికి సంబంధించి పలు అంశాలపై జాయింట్ కమిషనర్ కలెక్టరుతో చర్చించారు.

## రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలి

**- ఏఓ విజయ కుమార్ రెడ్డి**

**బేతంచెర్ల జులై 24:** బేతంచెర్ల మండలం లోని రైతు లు ఖరీఫ్ 2025 లో వేసిన పంటలను నమోదు చేయించుకోవాలని ఏ ఓ విజయ కుమార్ రెడ్డి గురువారం అన్నారు. ఏ ఓ మాట్లాడుతూ... రైతులు ఈ ఖరీఫ్ లో వేసిన పంట వివరాలు రైతు సేవ కేంద్రాల్లో తెలియజేయగలరని,పంట నమోదు ను ప్రతి రైతు కచ్చితంగా చేయించుకోవాలని ఆయన అన్నారు. రైతులు పంట నమోదు చేయించుకోవడం వలన,రైతులకు పంట రుణాలు ,పంట బీమా,పంట నష్ట పరిహారం,మద్దతు ధరకు పంట ను అమ్ముకోవడం వంటి ప్రయోజనాలు పొందవచ్చు అని ఆయన అన్నారు.కావున బేతంచర్ల మండల లో నీ గ్రామాల రైతులు వారి రైతు సేవ కేంద్రం నందు పంట నమోదు చేయించుకోవా లన్నారు. బేతంచర్ల గ్రామ రైతులు మండల వ్యవసాయ అధికారి కార్యాలయం లో పంట నమోదు చేయించు కోవాలని,మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు. మండలంలో కొలుములపల్లి,ఏంబయి ఈపాటికే పంట నమోదు కార్యక్రమం మొదలైందని అయన తెలిపారు.

# అప్రమత్తంగా ఉండండి... జిల్లాల్లో పర్యటించండి

**● ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను ఆదేశించిన మంత్రి దామోదర రాజనర్సింహ.**

**● సంగారెడ్డి నుంచి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి ● హైరిస్క్ జోన్లలో ప్రివెంటీవ్ మెజర్స్‌పైన దృష్టి పెట్టాలని ఆదేశం ● వరద ప్రభావిత ప్రాంతాల నుంచి గర్భిణులను తరలించాలని సూచన ● హాస్పిటళ్లలో సానిటేషన్‌పై స్పెషల్ ఫోకస్.. పరిశుభ్రత లోపిస్తే కఠిన చర్యలు ● హాస్పిటల్ క్యాంటీన్లలో తనిఖీలు చేయాలని ఫుడ్ ఇన్‌స్పెక్టర్లకు సూచన ● ఇంట్లోనే ఫ్రెష్‌గా వండుకుని తినాలని ప్రజలకు మంత్రి విజ్ఞప్తి.**

**సంగారెడ్డి జులై 24:** రాష్ట్రంలో వర్షాలు, వాతావరణ మార్పులతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి దామోదర రాజనర్సింహ హెచ్చరించారు. తక్షణమే జిల్లాలకు వెళ్లి,ప్రభుత్వ హాస్పిటళ్లను సందర్శించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.ఈ మేరకు సంగారెడ్డి పర్యటనలో మంత్రి హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు,ఇతర ఉన్నతాధికారులతో గురువారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ప్రివెంటివ్ మెజర్స్‌పైన దృష్టి సారించాలని అధికారులకు మంత్రి సూచించారు.కేసులు ఎక్కువగా నమోదవుతున్న ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో పంచాయతీరాజ్, మునిసిపల్ డిపార్ట్‌మెంట్లను అలర్ట్ చేయాలని ఆదేశించారు.ఆయా ప్రాంతాల్లో అవేర్‌నెస్ క్యాంపులు,మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ ప్రాంతాల్లో యాంటిలార్వాల్ ఆపరేషన్స్, ఫాగింగ్, ఇండోర్ స్ప్రేయింగ్ విస్తృతంగా చేయాలన్నారు.క్రమం తప్పకుండా మంచి నీటి నమూనాలను పరీక్షించాలన్నారు. సీజనల్ వ్యాధులతో ప్రభుత్వ హాస్పిటళ్లలో ఓపీ, ఐపీ పెరిగే అవకాశం ఉన్నందున,ఓపీ కౌంటర్లను పెంచాలని,అవసరమైతే ఓపీ టైమింగ్స్‌ను పొడిగించుకోవాలని మంత్రి ఆదేశించారు.అన్నిరకాల మెడిసిన్స్, డయాగ్నస్టిక్ ఎక్విప్‌మెంట్స్,టెస్టింగ్ కిట్స్ సరిపడా అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.ఇన్‌పేషెంట్లు,అవుట్ పేషెంట్లకు అవసరమైన అన్ని టెస్టులు హాస్పిటల్స్‌లోనే చేయాలన్నారు. టీ-డయాగ్నస్టిక్ సెంటర్లపై పర్యవేక్షణ పెంచాలని,అన్ని రకాల టెస్టులు చేయడంతోపాటు,అదేరోజు పేషెంట్లకు రిపోర్టులు అందజేయాలన్నారు. ప్రభుత్వ హాస్పిటళ్లలో సానిటేషన్,డైట్ నిర్వాహణ సరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు హాస్పిటళ్లలో తనిఖీ చేయాలని మంత్రి ఆదేశించారు. హాస్పిటల్స్‌లో వార్డులు,వాష్‌రూమ్‌లు పరిశుభ్రంగా లేకపోయినా,పేషెంట్లకు అందించే ఆహారంలో నాణ్యత లోపించినా హాస్పిటల్ సూపరింటెండెంట్,ఆర్ఎంవోలు, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటళ్లలో జిల్లా, రాష్ట్రస్థాయి ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు రెగ్యులర్‌గా తనిఖీలు చేయాలన్నారు.ప్రైవేటు హాస్పిటళ్లపై నిఘా పెంచాలని, డెంగీ, ప్లేట్‌లెట్స్ పేరిట ప్రజలను దోచుకునే ప్రయత్నం చేస్తే, కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బిల్లులు అధికంగా వేసే హాస్పిటళ్లపై నిబంధనల ప్రకారం వ్యవహరించి, పేషెంట్లను దోచుకోకుండా చూడాలన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయని, ఈ క్రమంలో రైతులు ఎక్కువ సమయం పొలాల్లోనే గడుపుతారని.. ఈ క్రమంలో పాము, తేలు కాటుకు గురయ్యే ప్రమాదం ఉంటుందని మంత్రి హెచ్చరించారు. ప్రైమరీ హెల్త్ సెంటర్ నుంచి టీచింగ్ హాస్పిటల్ వరకూ అన్ని హాస్పిటళ్లలో పాము, తేలు కాటు పేషెంట్లకు ట్రీట్‌మెంట్ అందించేందుకు అవసరమైన మెడిసిన్, ఇంజెక్షన్లు అందుబాటులోకి ఉంచుకోవాలన్నారు.అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు, గర్భిణులకు తక్షణమే వైద్య సేవలు అందించాలని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో నివసిస్తూ.. ఎస్టిమేటెడ్ డెలివరీ డేట్ దగ్గరలో ఉన్న గర్భిణులను హాస్పిటల్స్‌లోని బర్త్ వెయిటింగ్ రూమ్స్‌కు తరలించి సేవలందించాలని మంత్రి సూచించారు. అంబులెన్స్‌లు, 102 వాహనాలు అన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, ఎక్కడ ఎమర్జెన్సీ ఉన్నా తక్షణమే వెళ్లి పేషెంట్‌ను తరలించేలా డ్రైవర్లు, ఈఎంటీలను 24 గంటలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. భారీ వర్షాలు, గాలుల వల్ల విద్యుత్ అంతరాయం తలెత్తే ప్రమాదం ఉన్నందున, హాస్పిటళ్లలోని జనరేటర్లను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.**ఇంట్లోనే ఫ్రెష్‌గా వండుకుని తినండి.. ప్రజలకు మంత్రి విజ్ఞప్తి** మారిన వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో దగ్గు, జలుబు, జ్వరం, డెంగీ,



మలేరియా వంటి సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఇంట్లోనే తాజాగా వండిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో హొటల్స్‌లో ఆహారం తినాల్సి వస్తే, శుభ్రత పాటించే హొటల్స్‌నే ఎంచుకోవాలని సూచించారు. మంత్రి ఆదేశాలతో హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత సత్యనారాయణ, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ ఫణీంద్రరెడ్డి, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్‌రెడ్డి, ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్‌కుమార్, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవింద్ర నాయక్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరేంద్ర కుమార్, వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్, ఆయుష్ డైరెక్టర్ శ్రీకాంత్ బాబు తదితరులు జిల్లాల్లో పర్యటించనున్నారు.

# కురవి ఓం ఫంక్షన్ హాల్‌లో నూతన రేషన్ కార్డులు పంపిణీ

**● సన్న బియ్యం ఇవ్వడం దేశ చరిత్రలో ఓ గొప్ప మైలురాయి ● అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందించడమే ప్రభుత్వ లక్ష్యం ● పేదలకు ఆహార భద్రతతో పాటు అనేక సంక్షేమ పథకాలు అందుతాయి ● ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్**

**కురవి జులై 24:**కొత్త రేషన్ కార్డులతో పేదల జీవితాల్లో నూతన ఆశలు నింపిన ప్రజాప్రభుత్వం ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆహార భద్రతకు కట్టుబడి, అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందించడమే లక్ష్యంగా ముందడుగు వేసింది. ఈ దిశగా డోర్నకల్ నియోజకవర్గంలోని కురవి మండలంలో, ఓం ఫంక్షన్ హాల్‌లో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు కొత్త రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో



అధికారంలో ఉన్న ప్రభుత్వాలు పేదల పట్ల తీవ్రంగా అన్యాయం చేశాయి. పదేళ్లపాటు రాష్ట్రంలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా జారీ చేయని దారుణ చరిత్ర వారిది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల మొరలు ఆలకిస్తూ వారిని న్యాయహక్కుల మార్గంలో ముందుకు నడిపిస్తోంది," అని పేర్కొన్నారు.రేషన్ కార్డులు ద్వారా పేదలకు ఆహార భద్రతతో పాటు అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయి. ఒక్కో కుటుంబ సభ్యుడికి నెలకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం దేశ చరిత్రలో ఓ గొప్ప మైలురాయిగా నిలుస్తోంది," అని వివరించారు.డాక్టర్ రామచంద్రనాయక్ కార్యకర్తలకు సూచిస్తూ,"కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో మనం మరింత చురుగ్గా ఉండాలి. ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టే బాధ్యత ప్రతి కార్యకర్తదే. ఈ కరపత్రాల ద్వారా గడపగడపకూ ప్రభుత్వ విజ్ఞతను తెలియజేయండి," అని పిలుపునిచ్చారు.ప్రజాప్రతినిధులు, అధికారులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, పెద్ద సంఖ్యలో లబ్దిదారులు పాల్గొన్నారు. లబ్దిదారులు తమకు రేషన్ కార్డు అందించిన ఎమ్మెల్యే కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎరువుల షాప్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్



**మహబూబాబాద్, జులై 24:**తెలంగాణ ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ – మరిపెడ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎరువుల దుకాణాన్ని చిన్నగూడూరు మండలం జయ్యారం గ్రామంలో డోర్నకల్ శాసనసభ్యులుప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామ చంద్రనాయక్ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ, రైతులకు అవసరమైన ఎరువులు సరైన సమ యంలో, న్యాయమైన ధరల వద్ద అందుబాటులో ఉండేలా ప్రభుత్వ కార్యక్రమాలు అమలవుతున్నాయని పేర్కొన్నారు. వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోందన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా వ్యవసాయ శాఖ చేపడుతున్న ఈ విధమైన చర్యలు గ్రామీణ ప్రాంతాల అభి వృద్ధికి కీలకం అని అన్నారు. సహకార సంఘాల ప్రతినిధు లు, రైతులు,ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కేటీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ మళ్ళీ అధికారంలోకొస్తుంది





**● మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు**

**● బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు, రక్తధానం శిబిరం**

**ఖమ్మం, జులై 24:** తెలంగాణ ఐకాన్, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకొస్తుందని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు లు అన్నారు. ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ నందు ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ నాయకత్వంలో గురువారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ ఐకాన్ కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి యువనేత కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా ముఖ్యఅతిధులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ఆర్.జె.సి కృష్ణ, కూరాకుల నాగభూషణం, ఉప్పల వెంకటరమణ, బొమ్మెర రామ్మూర్తి, బి రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం పార్టీ ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్పొరేటర్లు, తెలంగాణ ఉద్యమకారులు, కార్యకర్తలతో కలిసి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేశారు. ఈ రక్తదాన శిభిరంలో 60మందికి పైగా రక్తధానం చేశారు. కేక్ కటింగ్, రక్తదానం అనంతరం లాంగ్ లీవ్ కేటీఆర్ అంటూ.. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ.. తమ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ.. కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా, అదేవిదంగా ఖమ్మం జిల్లాలో సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమైన విషయమన్నారు. కేటీఆర్ అధికారంలో ఉన్నా, లేకున్నా తన పుట్టినరోజు సందర్భంగా "గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమం ద్వారా సామాజిక సేవలో భాగంగా విద్యార్థులకు లాప్టాప్ లు, ఫీజులు, ప్రభుత్వ ఆసుపత్రులకు అంబులెన్సులు, వికలాంగులకు వాహనాలు అందిస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రగతిలో భాగంగా కేటీఆర్ కృషి వల్ల రాష్ట్రంలో ఐటీ రంగాన్ని విస్తృతంగా ఏర్పాటు చేయడంతోనే లక్షలాదిగా ప్రైవేటు ఉద్యోగాలు తెలంగాణ బిడ్డలకు కల్పించబడ్డాయన్నారు. సామాజిక సేవలో నిత్యం ముందుండే కేటీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలంటూ.. కేటీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ రాబోయే స్థానిక ఎన్నికల్లో అఖండ విజయం సాధిస్తుందని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారం చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ఆంధ్ర సొసైటీ బ్యాంక్ చైర్మన్ బి రెడ్డి నాగచంద్ర రెడ్డి, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ ఖమర్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, బిచ్చాల తిరుమలరావు, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, రఘునాథపాలెం మండలం అధ్యక్షుడు వీరు నాయక్, తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న, పిన్ని కోటేశ్వరరావు, కార్పొరేటర్లు శీలంశెట్టి వీరభద్రం, దండా జ్యోతి రెడ్డి, కూరాకుల వలరాజు, శ్రీవిద్య, బత్తుల మురళి, మాజీ ముదిగొండ మండల జడ్పీటీసీ సామినేని హరిప్రసాద్, మహిళా నాయకురాలు భారతి, కొల్లు పద్మ, నాయకులు ముత్యాల వెంకటప్పారావు, బంక మల్లన్న, శంకర్, బిక్షం, ఇంటూరి శేఖర్, మెంటం రామారావు, మీగడ శ్రీనివాస్ యాదవ్, పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, బలుసు మురళీకృష్ణ, మహమ్మద్ రసూల్, సద్దాం షేక్, మద్దెల విజయ్, మాటేటి కిరణ్, చీకటి రాంబాబు, షారుక్, ఆసిఫ్, అప్సర్, బురాన్, ఆరెంపుల వీరభద్రం, ఉస్మాన్, మన్సూర్, నెమలికొండ వంశీ, నెమలి కిషోర్, నారమళ్ళ వెంకన్న, ఎల్వీ రత్నం, షకీన, శైలజా, మాధవి పాల్గొన్నారు.



## చిట్యాల మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు



**చిట్యాల, జులై 24:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్ మరియు మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు వారు మాట్లాడుతూ కేటీఆర్ నిరంతరం పేద ప్రజల తరఫున పోరాటం చేసే రామన్నకు ఆ దేవుడు ఆశీస్సులు ఉండాలని అన్నారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళ నాయకురాలు కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు



# మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్థిక చేయూత: ప్రణవ్..

- హుజురాబాద్ బస్ స్టాండ్ సందర్శన,సమస్యలు పరిష్కరిస్థాం
- ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తాం
- బండి ట్రాప్‌లో ఈటల,ఈటెల ట్రాప్ లో బండి కాదు,బీజేపీ ట్రాప్ లో కౌశిక్ రెడ్డి పడుతున్నాడు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం.



**హుజురాబాద్ జులై 24:** ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకాన్ని అమలు చేసి మహిళలకు ఆర్థికంగా చేయూతనిస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం రోజున హుజురాబాద్ పట్టణంలోని బస్ స్టాండ్ ను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా బస్ స్టాండ్ లో ఉన్న పలు సమస్యలు ప్రణవ్ దృష్టికి తీసుకురాగా వాటిని సంబంధిత మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి,పరిష్కరిస్తానని తెలిపారు.అనంతరం ప్రణవ్ మీడియాతో మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం పెట్టిన తర్వాత ఇప్పటివరకు 200 కోట్ల మంది మహిళలకు ఉచిత టికెట్ లను ఇచ్చామని,6,800 కోట్ల ప్రయాణ చార్జీలను మహిళలు ఆదా చేసుకున్నారని,ఇదొక చరిత్ర అని అన్నారు.హుజురాబాద్ డిపో పరిధిలో దాదాపు 1,34,02,821మందికి సుమారు 53 కోట్లు ప్రయాణ ఛార్జీలను మహిళలు ఆదా చేసుకున్నారని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల్లో చేసి చూపెట్టింది అన్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు వచ్చిందని,విమర్శించనవారే కితాబు ఇస్తున్నారని అన్నారు.మహిళలను ఆర్థికంగా చేయూత ఇవ్వాలనే ఉద్దేశ్యంతో మహిళా సంఘాలకు బస్ నడుపుకునే సౌకర్యాన్ని ప్రభుత్వం నుండి కల్పించామని అన్నారు. విజయవంతంగా పథకాన్ని నడిపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృత్ఞతలు తెలిపారు.**దళిత బంధు ఆపిందే కౌశిక్ రెడ్డి..**దళిత బంధు విషయంలో కౌశిక్ రెడ్డి డ్రామాలు ఆడుతున్నాడని,ఉప ఎన్నికల సమయంలో ప్రారంభమైన దళిత బంధు పథకం హుజురాబాద్ నియోజకవర్గంలో అందరికి ఇవ్వకుండా కౌశిక్ రెడ్డి కుట్రలు చేశారని అన్నారు.ప్రభుత్వ విప్ గా,ఎమ్మెల్సీ గా ఉండి ఆనాడు దళిత బంధు ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలని అన్నారు.కేవలం ఓట్ల రాజకీయం కోసం వారిని వాడుకున్నారే తప్ప వారి అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోపే దళిత సంఘాల నాయకులకు ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వ పెద్దలకు ఈ సమస్యపై పలు దఫాలు చర్చించగా గత జనవరిలో ఫ్రీజింగ్ ఎత్తివేశామని,ప్రభుత్వంలో ఉండి చేయలేక ఇప్పుడు మా ప్రభుత్వం చేస్తుంటే కౌశిక్ రెడ్డి ఓర్వలేకపోతున్నాడని,దళితులు ఎవరు అధైర్యపడిద్దని,ఆలస్యమైన అర్హులైన ప్రతి లబ్దిదారునికి దళిత బంధు నిధులు అందజేస్తామని,దళారులను నమ్మి మోసపోవద్దని అని అన్నారు.**ఇండ్లు ఇస్తాం,ప్రభుత్వ పథకాలను అందరికీ అందజేసేలా కృషి చేస్తా.**ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరు ఆందోళన చెందవద్దని,ప్రభుత్వం మంచి పనులు చేస్తుంటే స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి మింగుడు పడడం లేదని,అధికారంలో ఉన్నప్పుడు ఒక్క ఇళ్ళు అయినా హుజురాబాద్ పేద ప్రజలకు ఇచ్చాడా అని ప్రశ్నించారు? కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా పంచలేదని,ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో 3500 ఇళ్లను మొదటి విడతగా అందజేశామని,బేస్మెంట్ వరకు పూర్తైన ఇళ్లకు డబ్బులు కూడా పడ్డాయని,మొదటి కౌశిక్ రెడ్డి కళ్ళు పెద్దగా చేసి చూస్తే ప్రభుత్వం చేసే సంక్షేమ పథకాలు కనిపిస్తాయని అన్నారు.కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను త్వరలో మరమ్మతులు చేసి లబ్ధిదారులకు అందిస్తామనిన అన్నారు. సన్నబియ్యం,రేషన్ కార్డులు,ఆరోగ్య శ్రీ,రైతు భరోసా, రుణమాఫీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి పథకాలు ప్రజలకు ఉపయోగపడుతున్నాయని అన్నారు.**బీజేపీ ట్రాప్‌లో కౌశిక్ రెడ్డి,స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం.**బీజేపీ నాయకులు బండి సంజయ్,ఈటల రాజేందర్ మధ్య జరుగుతున్న అంతర్గత పార్టీ విషయాల్లో కౌశిక్ రెడ్డి దూరడం చూస్తే బీజేపీ ట్రాప్ లో కౌశిక్ రెడ్డి పడుతున్నాడని అందుకే బండి సంజయ్ కు మద్దతుగా మాట్లాడుతు న్నాడని ప్రణవ్ ఆరోపించారు.బీజేపీ,బీఆర్ఎస్ దొందూ దొందే అని ఎలక్షన్ నుండి చెప్తున్న అని ఇప్పుడు కౌశిక్ రెడ్డి మాట్లాడడం చూస్తుంటే నిజమని తెలుస్తుందని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 5 మండలాల్లో,2 పట్టణాల్లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని అన్నారు.హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడుతుందనీ ధీమా వ్యక్తం చేశారు.

# ఘనంగా కేటీఆర్ 49వ జన్మదిన వేడుకలు






**హుజూరాబాద్, జులై 24:**సంస్థ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 49వ జన్మదిన వేడుకలను హుజూ రాబాద్ పట్టణంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు కొలిపక శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఈ వేడుకల్లో భాగంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, కేటీఆర్ అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గందే రాధిక శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రాణి సురేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐలయ్య, మాజీ కౌన్సిలర్లు అపరాజ ముత్యం రాజు, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ముక్క రమేష్, రమాదేవి రోశెందర్, గనిశెట్టి ఉమామహేశ్వర్, నరేష్, కృష్ణ, ఇమ్రాన్‌తో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా వొడితల రాజేశ్వరరావు 14వ వర్ధంతి వేడుకలు

### తాత ఆశయాలను కొనసాగిస్తా: వొడితల ప్రణవ్

**హుజురాబాద్ జులై 24:**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, దివంగత ఎంపీ వొడితల రాజేశ్వరరావు 14వ వర్ధంతిని హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్డు వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వొడితేల రాజేశ్వరరావు సేవలను పలువురు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మనవడు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వోడితల ప్రణవ్ మాట్లాడుతూ, రాజేశ్వరరావు రాజ్యసభ సభ్యునిగా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకునిగా దేశానికి, ప్రజలకు ఎనలేని సేవలు అందించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. వారి బాటలో నడుస్తూ ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని ప్రణవ్ తెలిపారు.పేద కుటుంబాలకు చెందిన పిల్లలు విద్యకు దూరం కావొద్దని రాజేశ్వరరావు ఆశయంగా పెట్టుకున్నారని ప్రణవ్ గుర్తు చేశారు. నాటి ప్రధానమంత్రి పీవీ నరసింహారావుకు చేదోడు వాదోడుగా ఉండి, ఆపద సమయంలో దేశ రాజకీయాల్లో తనవంతు సహాయం అందించి రాజకీయ చతురత ప్రదర్శించారని ప్రణవ్ పేర్కొన్నారు. తన తాత ఆశయాలను కొనసాగిస్తూ విద్య, వైద్య రంగాల్లో పేద ప్రజలకు మరింత సేవ చేస్తానని ప్రణవ్ హామీ ఇచ్చారు.అనంతరం పార్టీ కార్యాలయంలో వొడితల రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రణవ్ అభిమానులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి భోజనం చేశారు.హుజురాబాద్, జమ్మికుంట, కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు, రాజేశ్వరరావు అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా టిజిఎంఈయు వజ్రోత్సవాలు





**హుజురాబాద్ జులై 24:** తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ వజ్రోత్సవాలను ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్వాతి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ నారాయణ రెడ్డి హాజరై మాట్లాడుతూ... తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మెడికల్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని ఆయన తెలిపారు. మెడికల్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించే కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం టీజీ ఎం ఈ యు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్లు గా జోష్ణ ప్రియదర్శిని, పద్మ, కార్యదర్శులుగా శోభ, జమునరాణి, సహాయ కార్యదర్శులుగా స్రవంతి, రోజా రాణి, కోశాధికారిగా కనక లక్ష్మి, కార్యవర్గ సభ్యులుగా స్వప్న, సుభాషిని, స్వరూప, రాజేశ్వరి, భాగ్యలక్ష్మి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యా ఇంగ్లీష్ మీడియంను అన్ని పాఠశాలలో ప్రవేశపెట్టాలి

- ప్రభుత్వ పాఠశాలలో మత విద్వేశాలు రెచ్చగొట్టే మనువాధుల చోరబాటును అరికట్టాలి
- గురుకులాల్లో విద్యార్థుల ఆత్మహత్యలను నివారించాలి
- డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ఉపాధ్యక్షులు రౌతు రమేష్, చుంచు రాజేందర్ డిమాండ్



**హనుమకొండ జులై 24:**తెలంగాణ రాష్ట్రం లో పూర్వ ప్రాథమిక విధ్యా ఇంగ్లీష్ మిడియంను అన్ని పాఠశాలలో ప్రవేశపెట్టాలని, ప్రభుత్వ పాఠశాలలో మత విధ్వేశాలు రెచ్చగొట్టే మనువాధుల చోరబాటును అరికట్టాలని, రాష్ట్ర వ్యాప్తంగా బెస్ట్ అవలెబబుల్ స్కూళ్ళలో చదువుతున్న విద్యార్థుల పెండింగ్ బకాయిలను చెల్లించాలని, కేవలం ఒక హనుమకొండ జిల్లాలోనే మూడు కొట్ల మూప్పై నాలుగు లక్షల ఎనబై వెయిల రూపాయాలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థుల ఆత్మహత్యలను నివారించాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్ష, ఉపాధ్యక్షులు రౌతు రమేష్ కుమార్, చుంచు రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం హనుమకొండ లోని కాకతీయ యూనివర్శిటీ లో డి బి ఎఫ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళికి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రౌతు రమేష్, చుంచు రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సరస్వతి పూజలు నిర్వహిస్తూ మతవిద్వేశాలు మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నరు.ఇప్పటికే ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులైన కోటగిరి మల్లి కార్జున్, తుక్కగూడ రాములు, బూరుగుపల్లి నరెందర్ నాయక్ పై దాడులు జరిగినందున ఆర్టికల్ 28 ప్రకారం విద్యా సంస్థలలో మత పరమైన బోదనను నిషేదించాలని కోరారు. స్కూల్ అనేది ఒక లౌకిక వాధ సెంటర్, ప్రజాస్వామ్య కేంద్రంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదన్నారు. విధ్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపోందించి మత సామరస్యాన్ని స్వస్తి పలికే విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హస్టళ్ళలో చదువుతున్న విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించాలన్నారుప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు లేరనే సాకుతో రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలను మూసి వేయాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. అభివృద్ధికి ఆమడ దూరంలో దళిత వాడలలో కొనసాగుతున్న పాఠశాలలను ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి పరచాలని, పాఠశాలలో చదువుకునే దూర ప్రాంత విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, జిల్లా అధ్యక్షుడు కొమ్ముల కరుణాకర్, జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ పాల్గొన్నారు.

# విడుదలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం

### - ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**చిట్యాల జులై 24:** భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిల్లా హౌసింగ్ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరీ పత్రాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని, లబ్ధిదారులకు మంజూరీ పత్రాలను అందజేశారు. చిట్యాల మండలం రామచంద్రాపురం, జూకల్, జడల్ పేట, శాంతినగర్ గ్రామాల లబ్ధిదారులు ఉన్నారు. అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లను ఇస్తామన్నారు. ఎమ్మెల్యే వెంట జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా హౌసింగ్ పీడీ లోకీలాల్, పలువురు ప్రజాప్రతినిధులు, ఆయా మండలాల అధికారులు, చిట్యాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి. , కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి..

- ఇందిరమ్మ ఇండ్లలో కూడా కేంద్ర ప్రభుత్వ నిధుల వాటా ఉంది
- రాబోయే స్థానిక ఎన్నికలకు బిజెపి శ్రేణులు సిద్ధం కావాలి
- మండల కార్యశాలలో ఎన్నికల ప్రభారి గుజ్జ శ్రీనివాస్...



**కరీంనగర్ జిల్లా జులై 24:** కేంద్ర ప్రభుత్వ నిధుల తోటే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్లలో కేంద్ర ప్రభుత్వ నిధుల వాటా కూడా ఉందని బిజేపి మండల ఎన్నికల ప్రభారి గుజ్జ శ్రీనివాస్ అన్నారు. స్థానిక వివిఎస్ఆర్ గార్డెన్లో బిజెపి మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన బిజెపి స్థానిక ఎన్నికల మండల కార్యశాలలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వైకుంఠదామాలు, సెగ్రేషన్ షెడ్లు, నర్సరీల నిర్వహణ, గ్రామ పంచాయతీల నిర్వహణతో పాటు ఇటివల గ్రామాలలో వేసిన సిసి రోడ్లు సైతం కేంద్ర ప్రభుత్వ నిధులతోనే నిర్మించారని, ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు కూడా ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద మంజూరి అయిన నిధులు మాత్రమే లబ్ధిదారులకు చెల్లిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్రంలో అధికారదర్పంతో విర్రవిగుతున్నారు తప్ప గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేసింది శూన్యంమని ఎద్దేవా చేశారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో ఎమ్మెల్యే మాట వారి నాయకులే పట్టించుకోవడంలేదని, ఎమ్మెల్యే ఒకటి చెప్తే ఇక్కడి నాయకులు మరొకటి చేస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టేందు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాబోయే స్థానిక ఎన్నికలకు బిజెపి నాయకులు సిద్దం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు జంగ జైపాల్ నాయకులు దొంగల రాముడు దాసారపు నరేందర్, మందాడి జగ్గారెడ్డి, కొయ్యడ అశోక్, వివిధ మండల మోర్చా అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంచార్జీలు, పాల్గొన్నారు.

# డబుల్ ఇంజన్ లేకుంటే పట్టించుకోరా

రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వం లేకుంటే...అక్కడ అభివృద్ధి పనులు సాగవా అక్కడి ప్రజలను దేశప్రజలుగా బిజెపి చూడడం లేదా...రాష్ట్రం ఏదైనా బిజెపి అధికారంలో ఉండి డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటేనే సహకారం అందిస్తారా ఇప్పుడు తెలంగాణ విషయంలో అదే కనిపిస్తోంది. ఎపితో పోలిస్తే తెలంగాణ పట్ల నిర్లక్ష్య వైఖరి కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉండొచ్చు గాక..ప్రజలనుపీడించడం ఎందుకు. పథకాలను ఆపడం ఎందుకు..నిధులను ఆపడం ఎందుకు...గత పదేళ్ల బిఆర్ఎస్ హయాంలోనూ... ఇప్పుడు కాంగ్రెస్ హయాంలోనూ ఇదే జరుగుతోంది.అవినీతి జరిగితే చర్యలు తీసుకోరు.కేవలం విమర్శలు చేసి ఊరుకుంటున్నారు. ఇలా చేయబట్టే కాళేశ్వరం విషయంలో లక్షకోట్లు తెలంగాణ ప్రజలు మునిగారు. ఇక ఎపిలో ఈ ఏడాదిలో నిధులు వరదలా పారుతున్నాయి. కేంద్రమంత్రులు ఎపికి క్యూ కట్టారు. వరాలు కోరుడు ఆలస్యం అన్నట్లుగా అన్నీ నెరవేరుస్తున్నారు. అక్కడి కేంద్రమంత్రులు నిలబడి సమస్యలను ప్రస్తావిస్తూ.. పరిష్కారాలు వెదుకుతున్నారు. దీనికి ఎవరికీ అభ్యంతరం లేదు. అక్కడా అభివృద్ధి జరగాల్సిందే. కానీ తెలంగాణను వెనకేయడం మాత్రం సరికాదు. కానీ తెలంగాణలో మాత్రం ఇద్దరు కేంద్ర మంత్రులు దుమమెత్తి పోయడానికే ఉన్నారు. నిరంతరాయంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిట్టడానికే సరిపోతోంది. రాజకీయంగా తిట్టు ఎలా ఉన్నా...ఢిల్లీ స్థాయిలో నిలబడి తెలంగాణకు రావాల్సిన నిధులు, పనులను సాధించాల్సి ఉంది. కానీ బండి సంజయ్, కిషన్ రెడ్డిలు అలా చేయడం లేదు. నిస్సిగ్గుగా.. నిర్లజ్జగా తెలంగాణ పట్ల చూపిస్తున్న వివక్ష గురించి ఎంత తక్కువగా చెప్పుకుంటే అంత మంచిది. నిజంగానే మోడీ తెలంగాణ పట్ల కక్షసాధింపు చాటుకున్నారు. ఒక్క పైసా కూడా కేటాయింపులు లేకుండా కొన్ని రాష్ట్రాలను నిర్లక్ష్యం చేశారు. మొన్నటి బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం చేశారు. ఇందులో నూటికినూరు శాతం నిజం. కేవలం ఎన్‌డిఎ భాగస్వామ్య రాష్ట్రాలకు మాత్రమే మేలు కలిగేలా తీసుకున్న నిర్ణయాలు సరికాదు. నిజానికి తెలంగాణ లేదా ఏ రాష్ట్రం అభివృద్ధి చెందినా అది దేశం అభివృద్ధికిందకే లెక్క. కానీ అలాంటి ప్రతిపాదనలు తెలంగాణ విషయంలో ఏమీ జరగలేదు. సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పలుమార్లు ఢిల్లీ చుట్టు తిరిగి వినతిపత్రాలు సమర్పించినా..సున్నా చూపారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం చుట్టూ తిరుతామని, అభివృద్ధి వేరు, రాజకీయాఆలు వేరని సిఎం రేవతం పదేపదే చెబుతున్నారు. ఏనాడు కూడా రాష్ట్రానికి సంబంధించిన పనులు, నిధులపై సిఎం రేవంత్‌తో ఇద్దరు కేంద్రమంత్రులు చర్చించలేదు. ఎన్నో ఆశలతో ఇచ్చిన వినతిపత్రాల ను చిత్తు కాగితాల కింద మార్చినట్లుగా కనిపిస్తోంది. తెలంగాణకే కాదు దేశం మొత్తం మీద బిజెపియేతర రాష్ట్రాల పరిస్థితి ఇలాగే ఉందేమో. అధికారంలో తాము లేకపోతే పట్టించు కోబోమని చెప్పకనే చెబుతున్నారు. అలాగే పేదలను గట్టెక్కించే ప్రయత్నాలు జరగలేదు. ధరలు ఎలా తగ్గించాలో చెప్పడంలేదు. ధరల పెరుగుదలకు కారణమై, సామాన్యుల దైనంది న జీవితాన్ని అతలాకుతలం చేస్తున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ఎలాంటి చర్యలూ ప్రకటించలేదు. ఈ దశాబ్ది ఆఖరికి పదికోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని ఘనంగా పేర్కొన్నా అందుకు తగిన కార్యాచరణ, నిధుల కేటాయింపూ కనపడ లేదు. ఉద్యోగాలు సృష్టిస్తామన్న మాట, గతంలో మోడీ ఇచ్చిన ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీలన్నీ డొల్లగా కనిపిస్తోంది. వ్యవసాయ రంగం మీద, ఉపాధి హామీ పథకం మీదా గతంలో మాదిరిగానే మోడీ ప్రభుత్వపు చిన్నచూపు కొనసాగింది. గ్రామీణ వ్యవసాయ కార్మికులకు, చిన్న రైతులకు, పేదలకు తోడ్పాటునిస్తున్న ఉపాధి హామీకి నిధులను తెగ్గోసింది. పాలమూరు-రంగారెడ్డి విషయం పేర్కొనలేదు. ట్రిపుల్ ఆర్ గురించి మాట్లాడడంలేదు. తెలంగాణలోని ప్రాజెక్టులను జాతీయ హోదా ఇవ్వాలని 10 ఏళు ్లగా విజ్ఞప్తి చేస్తున్నా ఆ దిశగా కేంద్రం పట్టించుకోకపోవడం దారుణం. గత 10 ఏళ్లుగా ప్రతి బడ్జెట్‌లో తెలంగాణ కు కేంద్రం మొండిచేయి చూపడంతో పాటు, అనేక పనులను పెండింగ్‌లో




పెడుతున్నారు. కంటోన్మెంట్ నుంచి కరీంనగర్,నిజామాబాద్ రోడ్ల విస్తరణ 12 ఏళ్లయినా ముందుకు సాగడం లేదు. విభజన సమస్యలకు చాపచుట్టేశారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి బిజెపికి చెందిన ఎంపిలను ఎనిమిది మంది గెలిపించినా రాష్ట్రానికి నరేంద్ర మోడీ నిధులు కేటాయించక పోవడం దారుణం కాక మరోటి కాదు. తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినా కేంద్రం మాత్రం కనీసం పట్టించుకోవడంలేదు. తెలంగాణ లోని ఏ ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఏఐబిపి స్కీంలోకి తీసుకోకపోవడం విశేషం. తెలంగాణకు ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం ఒక్క కొత్త ప్రాజెక్టును ప్రకటించలేకపోవడం విశేషం. సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్, వరంగల్ టెక్స్ టైల్ పార్కుకు ఆర్థిక సాయం, తెలంగాణలోని ఇండస్ట్రియల్ కారిడార్లకు నిధులు ఇవ్వడంలో కేంద్రం మొండిచేయి చూపింది. ఎపి రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌లో హామీ ఇచ్చిన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ లను పక్కన పడేశారు. తెలంగాణకు జాతీయ విద్యా సంస్థల కేటాయింపులకు సంబంధించి ఎలాంటి పురోగతి లేదు. తెలంగాణ కోసం ఏమి చేయదల్చుకున్నారో చెప్పాలి. అవసరమైతే కేంద్రంతో కొట్లాడి తెలంగాణ ఆత్మగౌరవం చాటడంలో కేంద్రమంత్రులు ముందు నిలబడాలి. తెలంగాణ ఫస్ట్..తరవాతే రాజకీయం అన్నది పంథా కొనసాగాలి. ఇక్కడ కాంగ్రెస్ ఉన్నా, రేపు బిజెపి వచ్చినా అభివృద్ధి జరగాలి.

---

## ధన్‌ఖడ్ సంచలన నిష్క్రమణ

ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నట్లు జగదీప్ ధన్‌ఖడ్ చేసిన ప్రకటన రాజకీయ వర్గాలనే కాక సామాన్య ప్రజలను సైతం ఆశ్చర్యపరచింది. ఇంకా రెండేళ్ల పదవీకాలం ఉండగానే ఆయన తన పదవికి రాజీనామా ఎందుకు చేశారనేది ఇప్పుడు అందరినీ వేధిస్తున్న ప్రశ్న. ఆరోగ్య కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు ధన్‌ఖడ్ ప్రకటించినప్పటికీ అంతకు మించిన బలమైన కారణమే ఉండి ఉంటుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నారు. జరిగిన పరిణామాలు సైతం ఆ ఆరోపణలను బలపరిచే విధంగా ఉండడం గమనార్హం. రాజీనామా ప్రకటన చేయడానికి కొద్దిగంటల ముందు కూడా ఆయన రాజ్యసభ చైర్మన్‌గా సభా కార్యకలాపాలను నిర్వహించారు.అంతేకాదు, బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశాన్ని కూడా నిర్వహించారు. ఆయన మాటల్లో కానీ, చేతల్లో కానీ ఎక్కడా రాజీనామా చేస్తారన్న సంకేతాలు కనిపించలేదు. మధ్యాహ్నం 12.30 గంటలకు తొలుత బిఎసి సమావేశం జరగ్గా ఆ సమావేశానికి రాజ్యసభలో సభా నాయకుడు జెపి నడ్డా, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజిజు సహా సభ్యులందరూ హాజరయ్యారు. మళ్లీ సాయంత్రం 4 గంటలకు సమావేశం కావాలని నిర్ణయించారు. అయితే సాయంత్రం జరిగిన సమావేశానికి నడ్డా కానీ, రిజిజు కానీ హాజరు కాలేదు. దీంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ధన్‌ఖడ్ సమావేశాన్ని మరుసటి రోజుకు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించి వెళ్లిపోయారు. అయితే రాత్రి 9 గంటల ప్రాంతంలో ఆరోగ్య కారణాల దృష్ట్యా ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నట్లు ధన్‌ఖడ్ తన 'ఎక్స్' ఖాతాలో ఉంచిన పోస్టులో పేర్కొన్నారు.ధన్‌ఖడ్ ప్రకటన రాజకీయ వర్గాలను దిగ్భ్రాంతికి గురి చేసింది. ఇంత హఠాత్తుగా రాజీనామాకు ఆయన నిర్ణయం తీసుకోవడం వెనుక అంతకన్నా బలమైన కారణాలు ఏమయినా ఉన్నాయా అనే అనుమానాలు వ్యక్తం కావడం మొదలైంది. కాంగ్రెస్ నేత జైరాం రమేశ్



చేసిన ట్వీట్ కూడా దీనికి బలం చేకూరుస్తోంది. మధ్యాహ్నం ఒంటిగంటనుంచి సాయంత్రం నాలుగున్నర మధ్య మూడున్నర గంటల సమయంలో తెరవెనుక అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయని, ఫలితంగానే నడ్డా, రిజిజులు బిఎసి సమావేశానికి ఉద్దేశపూర్వకంగానే రాలేదని, ముక్కుసూటి మనిషయిన ధన్‌ఖడ్ దీన్ని అవమానంగా భావించి రాజీనామా చేసి ఉంటారనేది జై రాం రమేశ్ ట్వీట్ సారాంశం. అయితే, వర్షాకాల సమావేశాల తొలి రోజు జరిగిన పరిణామాలే ధన్‌ఖడ్ రాజీనామాకు దారి తీసి ఉంటాయనే వాదన కూడా ఉంది.ఇంట్లో నోట్ల కట్టలు పట్టుబడిన ఉదంతంలో జస్టిస్ యశ్వంత్ వర్మ అభిశంసనను కోరుతూ ప్రతిపక్షాలు ఇచ్చిన నోటీసుకు ధన్‌ఖడ్ అంగీకరించడం ఆయన రాజీనామాకు కారణమయిందనేది విశ్వసనీయ వర్గాల కథనం. ఓవైపు జస్టిస్ వర్మ అభిశంసనకోసం లోక్‌సభలో తీర్మానం ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం సిద్ధమవుతున్న తరుణంలో ప్రతిపక్షాలు ఇచ్చిన నోటీసును ధన్‌ఖడ్ స్వీకరించడం ప్రభుత్వానికి మింగుడుపడలేదని అంటున్నారు. కనీసం ప్రభుత్వానికి మాటమాత్రమైనా సమాచారం ఇవ్వకుండా ప్రతిపక్షాల నోటీసును స్వీకరించడంతో క్రెడిట్ అంతా ప్రతిపక్షాలకు వెళ్లిపోయినట్లయిందని ప్రభుత్వం భావించినట్లు చెబుతున్నారు. బిజెపి వ్యక్తి అయిన ధన్‌ఖడ్ తన చర్య ద్వారా 'లక్ష్మణ రేఖ' దాటారని ప్రధాని మోడీతో జరిగిన సమావేశంలో సీనియర్ మంత్రులు అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. ఇదే ధన్‌ఖడ్ రాజీనామాకు దారి తీసి ఉంటుందనేది రాజకీయ వర్గాల అభిప్రాయం. వాస్తవానికి ధన్‌ఖడ్ మొదటినుంచి కూడా ముక్కుసూటి మనిషిగానే గుర్తింపు పొందారు. న్యాయవాదిగా, ఆ తర్వాత కేంద్రమంత్రిగా, చివరగా పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా పని చేసిన సమయంలోను సిద్ధాంతాలకు, నైతిక విలువలకు కట్టుబడే పని చేశారు. అందుకు ఆయన వివాదాస్పదుడుగా పేరు తెచ్చుకున్నారు. బెంగాల్ గవర్నర్‌గా పని చేసిన రెండేళ్ల కాలంలో 'ఫైర్‌బ్రాండ్'గా గుర్తింపు పొందిన ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగించారు. ఒకానొక సమయంలో గవర్నర్‌ను రీకాల్ చేయాలని మమత కేంద్రాన్ని కోరారంటే ఆయన ఎంత చండశాసనుడిగా పని చేశారో అర్థమవుతుంది. రాజ్యసభ చైర్మన్‌గా కూడా ఆయన ప్రతిపక్షాల ఒత్తిడికి ఏమాత్రం లొంగలేదు సరికదా కొంతమేరకు ప్రభుత్వానికి ఊరట కలిగించే నిర్ణయాలే తీసుకున్నారు. ఈ కారణంగా ఒక దశలో ధన్‌ఖడ్‌పై అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని కూడా ప్రతిపక్షాలు యోచించాయి.అలాంటి వ్యక్తి హఠాత్తుగా ఇప్పుడు అధికార పక్షానికి గిట్టని వ్యక్తిగా మారిపోవడం వింతే. ఆరోగ్య కారణాలవల్ల రాజీనామా చేసినట్లు చెబుతున్నా ఆయనకు పెద్దగా అనారోగ్య సమస్యలు ఉన్నట్లు ఎప్పుడూ వార్తలు రాలేదు. నెలరోజులు క్రితం కుమావో యూనివర్శిటీ స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొన్న సందర్భంగా ఆయన కాస్త అస్వస్థతకు లోనయ్యారు. ఆ తర్వాత ఆయన ఢిల్లీ ఎయిమ్స్‌లో చేరారు. నాలుగు రోజుల తర్వాత డిశ్చార్జ్ అయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్లు ధన్‌ఖడ్ గుండెకు సంబంధించిన సమస్యతో బాధపడుతున్నట్లు తెలిపారు. అయినప్పటికీ ఆయన చలాకీగా, ఆరోగ్యంగా ఉన్నట్లే కనిపించేవారు. ఇదిలా ఉంటే ధన్‌ఖడ్ రాజీనామా చేసిన తర్వాత బిజెపి నేతలు ఎవరు కూడా ఆయనను పరామర్శించిన పాపానపోలేదు. ప్రధాని నరేంద్ర మోడీ సైతం ఒక ప్రకటనతో సరిపెట్టారు. అంతటి ఉన్నత పదవిలో కొనసాగిన వ్యక్తికి రాజ్యసభ ఎంపిలు కనీసం వీడ్కోలు పలక లేదు. ఇటీవలి కాలంలో ఏ నేతకు కూడా ఇంత అవమానం జరగలేదేమో. ఇది బిజెపి ప్రభుత్వానికి ఏమాత్రం శోభనివ్వదనేది మాత్రం నిజం.

## టీచర్ల బదిలీలు ఇంకెప్పుడు



గత దశాబ్ద కాలంగా ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు లేక ఉపాధ్యా యులు ఉన్నా విద్యార్థులు లేక అనేక పాఠశాలలు మూతపడ్డాయి. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి, ఉపాధ్యాయు ల పోస్టులను భర్తీ చేయడం, ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీ లు చేయడం, ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో మౌలిక సదు పాయాలు కలిపించడం, ఎప్పుడులేని విధంగా వేసవి సెలవుల్లోనే ఉచితంగా పంపిణీ చేసే పాఠ్య, నోట్ పుస్తకాలు, యూనిఫాంలను సరఫరా చేయడం, పాఠశాలలలో కంప్యూటర్, ఇంటర్నెట్, ఉచితంగా కరెంటు సరఫరా చేయడంతో ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల రూపు రేఖలు మారిపోయి అనేక మంది విద్యార్థులు ప్రయివేటు పాఠశాలల నుండి ప్రభుత్వ బడుల వైపు మొగ్గు చూపుతున్నారు.తెలంగాణ రాష్ట్రంలో 2025 -26 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు ప్రశ్నార్థకంగా మారాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ ప్రధానోపాధ్యాయుల, స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు చేయనున్నట్లు సీనియారిటీ లిస్టులను తయారు చేశారు. కొంతమంది సీనియర్ ఉపాధ్యాయులు బదిలీలు చేసి పదోన్నతులు ఇవ్వాలని కోరడంతో పదోన్నతుల విషయంలో అధికారులు డోలాయమానంలో పడ్డారు. ముందు పదోన్నతులు ఇవ్వడంతో జూనియర్‌లకు మంచి పోస్టింగ్‌లు దక్కి సీనియర్‌లకు అన్యాయం జరుగుతుందని సీనియర్ ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికలకు నేడో రేపో నోటిఫికేషన్ విడుదల కానుండడంతో ఎలక్షన్ కోడ్ వలన ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు జరగడం అసాధ్యం అని అంటున్నారు. కేంద్రప్రభుత్వం జనగణన కోసం ఉత్తర్వులు జారీ చేయడంతో 2027 వరకు బదిలీలు, పదోన్నతులు జరగడమనేది అసంభవం అంటున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం 2020 (ఎన్.ఇ.పి) ప్రకారం 5o3o3o4 విధానాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని ప్రయత్నాలు చేస్తుండడంతో నూతన విద్యా విధానం 2020 అమలు చేస్తే పదోన్నతులు ఏ విధంగా ఇస్తారో అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్క్ అడ్జెస్ట్ మెంట్ అంటూ అదనంగా ఉన్న ఉపాధ్యాయులను జిల్లా పరిధిలో బదిలీలు చేసుకోవడానికి జిల్లా కలెక్టర్‌లకు అధికారులు ఇవ్వడంతో బదిలీలకు బ్రేక్ పడినట్టే అని అంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో ఉపాధ్యాయుల బదిలీ ప్రక్రియను ప్రారంభిస్తే నెల, నెల పదిహేను రోజులు పడుతుందని కొంత మంది ఉపాధ్యాయ సంఘాల నాయకులు వక్రభాష్యం చెబుతున్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాలలో ఎంతో అభివృద్ధి సాధించిన తెలంగాణ విద్యాశాఖ ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వారం రోజుల్లో పూర్తి చేయవచ్చని అంటున్నారు.కొంత మంది ఉపాధ్యాయ సంఘాల నాయకులు కావాలనే ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులకు ఆటంకం కలిగిస్తూ రాక్షసానందం పొందుతున్నారని ఉపాధ్యాయులు అంటున్నారు. గత పదిహేను, ఇరవై సంవత్సరాలుగా ఒకే క్యాడర్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పదోన్నతులు వస్తాయని ఆశపడుతున్న సమయంలో ఆటంకాలు కలిగించడం శోచనీయమని ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గత దశాబ్ద కాలంగా ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు లేక ఉపాధ్యాయులు ఉన్నా విద్యార్థులు లేక అనేక పాఠశాలలు మూతపడ్డాయి. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి, ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయడం, ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు చేయడం, ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కలిపించడం, ఎప్పుడులేని విధంగా వేసవి సెలవుల్లోనే ఉచితంగా పంపిణీ చేసే పాఠ్య, నోట్ పుస్తకాలు, యూనిఫాంలను సరఫరా చేయడం, పాఠశాలలలో కంప్యూటర్, ఇంటర్నెట్, ఉచితంగా కరెంటు సరఫరా చేయడంతో ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల రూపు రేఖలు మారిపోయి అనేక మంది విద్యార్థులు ప్రయివేటు పాఠశాలల నుండి ప్రభుత్వ బడుల వైపు మొగ్గు చూపుతున్నారు. కొన్ని జిల్లాలలో ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో అడ్మిషన్లు పూర్తి అయ్యాయి అనే బోర్డులు పెట్టిన స్థానిక నాయకుల నుండి, శాసన మండలి, శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు, కేంద్ర, రాష్ట్ర మంత్రుల నుండి ఐఎఎస్, ఐపిఎస్ ఉన్నతోన్నత అధికారుల నుండి ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో అడ్మిషన్ల కోసం సిఫారసు లేటర్‌లు తేవడం ఫోన్‌లు చేయించడం చేస్తున్నారు.

## నకిలీ విత్తులతో రైతులు చిత్తు

ప్రతిసారి నకిలీ విత్తనాలతో రైతులు మోసపోతున్నారు. దేశానికి అన్నం పెట్టేటువంటి రైతులు దళారుల చేతిలో మోసపోతు గోసపడుతున్నారు. వానాకాలం ప్రారంభమైతే చాలు దుక్కులన్నీ చదును చేసుకుని, పంట లు వేసుకోవడానికి సిద్ధంగా ఉంటాయి. ఇక వారికి కావాల్సింది నాణ్యమైనటువంటి విత్తనాలు. ఈ నాణ్యమైనటువంటి విత్తనాలకోసం వారు వారికి దగ్గరలో ఉన్నటువంటి ప్రైవేటు ఫర్టిలైజర్స్ షాపులపైన ఆధారపడుతుంటారు.అందులో కొంతమంది నాణ్యమైన విత్తనాలను రైతులకు ఇస్తే, కొంతమంది డబ్బే ప్రధానంగా నకిలీ విత్తనాలను విక్రయిస్తూ సంపాదిస్తున్నారు. ఇటీవల కాలంలో రకరకాల పేర్లతో, రకరకాల



కంపెనీలతో నకిలీ విత్తనాలు విచ్చలవిడిగా మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి.వర్షాలు ప్రారంభం కావడంతో నిషేధిత బిటి 3 (లూజ్) విత్తనాల విక్రయాలు గుట్టుచప్పుడు కాకుండా కొనసాగుతున్నాయి. గ్రామాలకు సంబంధించిన కొంతమంది ఓ ముఠాగా ఏర్పడి చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర నుండి నకిలీ బీటి 3 విత్తనాలను దిగుమతి చేసి రైతులకు కిలో రూ. 3000 లకు రైతులకు విక్రయిస్తున్నారు. ఇవేకాక రైతులు పెట్టేటువంటి పత్తి, వరి, మొక్కజొన్న, ఇతర పంటలకు సంబంధించిన, కూరగాయల, పండ్ల పంటలకు సంబంధించిన నకిలీ విత్తనాలు మార్కెట్లలో చాలాచోట్ల పట్టుబడుతున్నాయి. నకిలీ విత్తనాలే కాకుండా నకిలీ మందులు కూడా అనేకంగా ఉన్నాయి. పంటపై పిచికారి చేసేందుకు ప్రభుత్వ నిషేధిత గ్లైపోసెట్ మందులు సైతం ముందస్తుగానే సరఫరా చేస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే ప్రతి వానకాలం సీజన్‌లో కొంత మంది ముఠా సభ్యులు నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నట్లు తెలిసినప్పటికీ సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు తూతూ మంత్రంగా ఎరువుల దుకాణాల తనిఖీలు చేస్తున్నామంటూ చేతులు దులుపుకోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోంది.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శుక్రవారం,
25 జులై 2025


# సెప్టెంబర్‌లో ఆసియా కప్!

**• దుబాయ్‌లో నిర్వహించేందుకు ప్లాన్**




క్రికెట్ ఫ్యాన్స్‌కు గుడ్‌న్యూస్. 2025 ఆసియా కప్‌పై ఓ స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది. ఈ టోర్నీ నిర్వహణపై కొంత కాలంగా గందరగోళం నెలకొనగా గురువారం సస్పెన్స్ వీడింది. తాజాగా జరిగిన ఆసియా క్రికెట్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ మీటింగ్‌లో బీసీసీఐ పెద్దలు ఆన్‌లైన్‌లో పాల్గొన్నారు. అయితే వచ్చే ఏడాది టీ20 వరల్డ్‌కప్‌ను దృష్టిలో ఉంచుకొని ఈ టోర్నీని నిర్వహించాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది.ఈ టోర్నీకి సంబంధించిన ఆతిథ్య హక్కులు బీసీసీఐ వద్దే ఉన్నాయి. అయినప్పటికీ పలు కారణాల వల్ల తటస్థంగా దుబాయ్ వేదికగా సెప్టెంబర్‌లో ఈ టోర్నీని నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే దీనిపై అధికారికంగా ప్రకటన వచ్చే ఛాన్స్ ఉన్నట్లు బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా వెల్లడించారు.ఇటీవల పాకిస్థాన్‌తో ఉద్రిక్తతల కారణంగా ఈ టోర్నీపై సందిగ్ధం నెలకొంది. అసలు టోర్నీ ఉంటుందా అనే రేంజ్‌లో కాంట్రవర్సీ అయ్యింది. దాదాపు భారత్ ఈ టోర్నీలో పాల్గొనదని వార్తలు వచ్చాయి. పాకిస్థాన్‌తో ఏ టోర్నీలోనైనా అసలు మ్యాచ్ ఆడడం అసాధ్యం అని ప్రచారం సాగింది. అయితే అవన్నీ అవాస్తవమని బీసీసీఐ మెంబక్ ఈ ప్రచారాన్ని కొట్టి పడేశారు.తాజాగా ఆసియా కప్‌పై క్లారిటీ వచ్చేసింది. టోర్నీ టీ20 ఫార్మాట్లో జరగనుంది. అంతేకాకుండా ఈ టోర్నీ భారత్- పాకిస్థాన్ మధ్య కూడా మ్యాచ్ ఉండనున్నట్లు ఆసియా క్రికెట్ కౌన్సిల్ మెంబర్ ఒకరు చెప్పారు. దీంతో క్రికెట్ ఫ్యాన్స్‌లో జోష్ వచ్చేసింది. సెప్టెంబర్ రెండో వారంలో ఈ టోర్నీ ప్రారంభం కానున్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే త్వరలోనే ఈ టోర్నీ తేదీలను అధికారికంగా ప్రకటించే ఛాన్స్ ఉంది. కాగా, భారత్ డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోగి దిగనుంది. ఈ సారి టోర్నీ టీ20 ఫార్మాట్లో జరగనుంది. భారత్ డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోగి దిగనుంది. షెడ్యూల్ ప్రకారం ఈ టోర్నీలో భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్గానిస్థాన్, హాంకాంగ్, ఒమన్ జట్లు పాల్గొంటాయి. 8 జట్లను రెండు గ్రూపులుగా విభజించి మ్యాచ్‌లు నిర్వహించే ఛాన్స్ ఉంది.భారీ ఆదాయం తెచ్చే మ్యాచ్‌లు : భారత్- పాకిస్థాన్ మ్యాచ్‌లు ప్రపంచ క్రికెట్‌లో అత్యధిక ఆదాయాన్ని ఇచ్చే పోటీలు. లాంటి గవర్నింగ్ బాడీలకు ఈ మ్యాచ్‌లు చాలా కీలకం. భారత్‌కు ఆర్థికంగా పెద్దగా ప్రభావం లేకపోయినా, ఇతర బోర్డులకు మాత్రం ఇవి ప్రధాన ఆదాయ వనరులు. అందుకే గ్లోబల్ ఈవెంట్లలో భారత్- పాక్ పోటీలు నిర్వహించడానికే బోర్డులు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాయి.

# పంత్‌కు 6 వారాల రెస్ట్..

**• పంత్ స్థానంలో ఇషాన్‌కు చోటు!**

ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్ ఆడుతున్న భారత్‌ను గాయాల బెడద వెంటాడుతోంది. ఇప్పటికే ఆల్‌రౌండర్ నితీశ్‌కుమార్‌రెడ్డి గాయం కారణంగా సిరీస్ మొత్తానికి దూరంకాగా పంత్ కూడా అదే జాబితాలో చేరాడు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న నాలుగో టెస్ట్ తొలిరోజు వోక్స్ వేసిన ఫుల్ లెంగ్త్ బంతిని రివర్స్ స్వీప్ ఆడేందుకు విఫలయత్నం చేసి పంత్ గాయపడ్డాడు.బ్యాట్‌కు తగిలిన తర్వాత బంతి కుడి పాదానికి బలంగా తాకడంతో గాయమైంది. పాదం బాగా వాయడంతోపాటు రక్తస్రావం కూడా జరిగింది. దీంతో పంత్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. నడవలేని పరిస్థితుల్లో గోల్ఫ్‌కార్ట్‌లో పెవిలియన్‌కు తరలించారు. పంత్ 6 వారాలపాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించినట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఈ టెస్టు సిరీస్‌లో పంత్ స్థానాన్ని ఇషాన్ కిషన్‌తో భర్తీ చేసే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నాయి.బంతి పంత్ కాలుకు బలంగా తాకడంతో కాలు వాపు రావడంతోపాటు రక్త స్రావం కూడా జరిగింది. వెంటనే ఫిజియోలు మైదానంలోకి వచ్చి పంత్ గాయాన్ని పరిశీలించారు. తీవ్రత పెద్దది కావడంతో అతడిని గోల్ఫ్ కార్ట్‌లో పెవిలియన్‌కు తరలించారు. దీంతో పంత్ ఇన్నింగ్స్ మధ్యలోనే రిటైర్ హర్ట్‌గా వెనుదిరగాల్సి వచ్చింది. పంత్ క్రీజును వీడిన సమయంలో 48 బంతుల్లో 37 పరుగులు చేశాడు.పంత్ గాయం టీమ్‌ఇండియాకు పెద్ద ఎదురు దెబ్బగా మారనుంది. అతడు బ్యాటింగ్‌కు రాకపోతే భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 9 వికెట్లతోనే ఆడాల్సి ఉంది. ఇది జట్టుపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ కీలక వ్యాఖ్యలు చేసింది. జట్టుకు అవసరమైతే పంత్ బ్యాటింగ్‌కు దిగుతాడని బీసీసీఐ తాజాగా పేర్కొంది. ఇక బ్యాటింగ్ తర్వాత పంత్ డగౌట్‌కే పరిమితం అవుతాడు. అతడి స్థానంలో ధ్రువ్ జురెల్ వికెట్ కీపింగ్ కొనసాగిస్తాడు.ఈ మ్యాచ్‌లో పంత్‌కు తాను రివర్స్ స్వీప్ షాట్ ప్రయత్నించినప్పుడే గాయపడ్డాడు. దీనిపై ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ రికీ పాంటింగ్ స్పందించాడు. అతడికి సీరియస్ ఇంజ్యూరీ కాకుంటే బాగుండు అని కోరాడు. కాలు క్రాక్ రావడం లేదా విరగడం వంటిది జరగకూడదని ఆశించాడు. అదే క్రమంలో పంత్ ఈ విధంగా ఇంకెప్పుడు రివర్స్ స్వీప్ ఆడవద్దని అన్నాడు. ఒకవేళ పంత్ దూరమైతే భారత్‌కు పెద్ద దెబ్బ పడినట్లే అని పాంటింగ్ పేర్కొన్నాడు.



## అరంగేట్రం కోసం అభిమన్యు ఈశ్వరన్

# ఎదురుచూపులు



భారత క్రికెట్‌లో ప్రతిభకు కొదవ లేదు. ప్రతి సంవత్సరం, దేశంలోని ప్రతి మూల నుంచి వర్ధమాన తారలు రంజీ ట్రోఫీ, దులీప్ ట్రోఫీ, ఇరానీ కప్, ఇండియా ఏ వంటి వేదికలపై తమను తాము నిరూపించుకుంటున్నారు. కానీ, జాతీయ జట్టులో స్థానం సంపాదించే విషయానికి వస్తే, చాలా మంది ఆటగాళ్ల కృషి, సెలెక్టర్ల టేబుల్‌కు చేరే సమయానికి వృధా అవుతుంది. దీని కారణంగా, వారు జట్టులో తమ స్థానం కోసం చాలా కాలం వేచి ఉండాల్సి వస్తుంది.కానీ ఈలోగా, జట్టులో భాగమైన తర్వాత కూడా భారత్ తరపున ఆడలేకపోతున్న కొంతమంది ఆటగాళ్ళు ఉన్నారు. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ చాలా కాలంగా విస్మరిస్తున్న టీం ఇండియా క్రికెటర్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. 37 సెంచరీలు, 12000 కంటే ఎక్కువ పరుగులు చేసినప్పటికీ, అతను ఇంకా అరంగేట్రం చేయలేకపోతున్నాడు. భారత క్రికెట్ కారిడార్లలో ప్రతిభ పుష్కలంగా ఉంది. దేశీయ క్రికెట్‌లో, బౌలర్లు, బ్యాటర్లు అద్భుతంగా రాణిస్తున్నారు. సెలెక్టర్ల దృష్టిని అలాగే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్నారు. కానీ, ఈ ఆటగాళ్లలో కొంతమంది మాత్రమే టీమ్ ఇండియాలో చోటు సంపాదించడంలో విజయం సాధిస్తున్నారు.కానీ ఈలోగా, జట్టులోకి వచ్చినప్పటికీ, అరంగేట్రం చేసే అవకాశం లభించని చాలా మంది ఆటగాళ్ళు కూడా వెలుగులోకి వస్తున్నారు. స్టార్ బ్యాట్స్‌మన్ అభిమన్యు ఈశ్వరన్ విషయంలో కూడా ఇప్పుడు ఇలాంటిదే జరుగుతోంది. 29 ఏళ్ల ఈ ఆటగాడు ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో బాగా రాణించడం ద్వారా తన బ్యాటింగ్ నైపుణ్యాన్ని నిరూపించుకున్నాడు. అయినప్పటికీ, అతను ఇంకా టీం ఇండియా తరపున అరంగేట్రం చేయలేదు. 2013లో తన క్రికెట్ కెరీర్‌ను ప్రారంభించిన అభిమన్యు ఈశ్వరన్‌కు టీమ్ ఇండియాలో చాలాసార్లు అవకాశం లభించింది. కానీ, ప్రతిసారీ అతను ప్లేయింగ్ ఎలెవెన్‌లో చోటు దక్కించుకోలేకపోయాడు. ప్రస్తుతం, అతను ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం భారత జట్టుతో ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్నాడు. అక్కడ అతను బెంచ్‌లోనే కనిపిస్తున్నాడు. దీని కారణంగా, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, జట్టు మేనేజ్‌మెంట్ నిర్ణయాలపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అభిమన్యు ఈశ్వరన్ బెంగాల్ తరపున 103 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడి 177 ఇన్నింగ్స్‌ల్లో 48.70 సగటుతో 7841 పరుగులు చేశాడు. ఇందులో 27 సెంచరీలు ఉన్నాయి. 89 లిస్ట్ ఏ మ్యాచ్‌ల్లో, అతను 9 సెంచరీలతో 3857 పరుగులు చేశాడు. 34 టి20 మ్యాచ్‌ల్లో 976 పరుగులు చేశాడు. ఈ విధంగా, అతను తన దేశీయ క్రికెట్ కెరీర్‌లో 12000 కంటే ఎక్కువ పరుగులు పూర్తి చేశాడు.అభిమన్యు ఈశ్వరన్ వయసు ప్రస్తుతం 29 సంవత్సరాలు, అంటే అతని టెస్ట్ కెరీర్‌కు ఇంకా 4-5 సంవత్సరాలు మిగిలి ఉన్నాయని గమనించాలి. యశస్వి జైస్వాల్, శుభ్‌మాన్ గిల్, సాయి సుదర్శన్ వంటి యువ బ్యాటర్లు దూకుడు శైలితో సెలెక్టర్లను ఆకట్టుకున్నారు.ఇది కాకుండా, కేఎల్ రాహుల్, రిషబ్ పంత్ వంటి అనుభవజ్ఞులైన బ్యాటర్లు కూడా జట్టులో ఉన్నారు. ఈ ఆటగాళ్ల ఉనికి అభిమన్యు ఈశ్వరన్ జట్టులో చోటు సంపాదించడం అంత సులభం కావడ ం లేదు. ఇటువంటి పరిస్థితిలో, అతను అరంగేట్రం చేయకుండానే రిటైర్మెంట్ ప్రకటించాల్సి రావొచ్చు.



## వీడ్కోలు మ్యాచ్‌లో గర్జించిన

# ఆండ్రీ రస్సెల్

వెస్టిండీస్ దిగ్గజ ఆల్ రౌండర్ ఆండ్రీ రస్సెల్ తన చివరి అంతర్జాతీయ మ్యాచ్‌లో కూడా బ్యాట్ విధ్వంసం సృష్టించింది. తన కెరీర్‌లో ఎన్నో తుఫాన్ ఇన్నింగ్స్‌లు ఆడిన రస్సెల్, ఆస్ట్రేలియాతో జరిగిన ఈ మ్యాచ్‌లో కంగారూ బౌలర్లను ఉతికారేశాడు. డేంజరస్ బ్యాటింగ్‌కు పేరుగాంచిన రస్సెల్.. తన పవర్ హిట్టింగ్‌ను మరోసారి ప్రదర్శించి సిక్సర్లు బాదేశాడు. అయితే, రస్సెల్ విజయంతో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకలేకపోయాడు. ఎందుకంటే ఆస్ట్రేలియా వెస్టిండీస్‌తో జరిగిన ఈ రెండవ టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ను 8 వికెట్ల తేడాతో గెలుచుకుని సిరీస్‌లో 2-0 ఆధిక్యంలో ఉంది.ఆస్ట్రేలియాతో జరుగుతున్న టీ20 సిరీస్‌లో రెండో మ్యాచ్ తన అంతర్జాతీయ కెరీర్‌లో చివరి మ్యాచ్ అని ఆండ్రీ రస్సెల్ ఇప్పటికే ప్రకటించాడు. ఈ మ్యాచ్‌లో, వెస్టిండీస్ జట్టులో సగం మంది 98 పరుగుల వద్ద పెవిలియన్‌కు తిరిగి వచ్చినప్పుడు రస్సెల్ క్రీజులోకి వచ్చాడు. రస్సెల్ వచ్చిన వెంటనే, అతను తన బలాన్ని ప్రదర్శించి ఫోర్లు, సిక్సర్లు కొట్టడం ప్రారంభించాడు. అయితే, సెంచరీ వైపు వేగంగా కదులుతున్న రస్సెల్ నాథన్ ఎల్లిస్ ఉచ్చులో చిక్కుకుని అవుట్ అయ్యాడు. రస్సెల్ 15 బంతుల్లో 36 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో నాలుగు సిక్సర్లు, రెండు ఫోర్లు ఉన్నాయి.వెస్టిండీస్ జమైకాలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 8 వికెట్ల తేడాతో గెలిచింది. టాస్ ఓడిన తర్వాత, ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 8 వికెట్ల నష్టానికి 172 పరుగులు చేసింది. దీనికి ప్రతిస్పందనగా, ఆస్ట్రేలియా జట్టు దూకుడుగా బ్యాటింగ్ చేసి కేవలం 15.2 ఓవర్లలోనే విజయం సాధించింది. ఆ జట్టు గ్లెన్ మాక్స్‌వెల్ (12), కెప్టెన్ మిచెల్ మార్ష్ (21) వికెట్లను 42 పరుగులకే కోల్పోయింది. ఆ తర్వాత, జోష్ ఇంగ్లిస్ (33 బంతుల్లో 5 సిక్సర్లు, 7 ఫోర్లతో 78 పరుగులు), కామెరాన్ గ్రీన్ (32 బంతుల్లో 56 పరుగులు)తో కలిసి మూడో వికెట్‌కు 131 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నెలకొల్పి ఆస్ట్రేలియాకు 28 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని అందించారు. తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడిన రస్సెల్‌కు మ్యాచ్ ప్రారంభానికి ముందు అతని సహచరులు మరియు , ఆస్ట్రేలియా ఆటగాళ్లు 'గార్డ్ ఆఫ్ హానర్' ఇచ్చారు. వెస్టిండీస్ క్రికెట్ బోర్డు తన అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్‌లో ఈ వీడియోను కూడా పోస్ట్ చేసింది. దీంతో పాటు గిటార్ తీగలతో కూడిన బ్యాట్‌ను బహుమతిగా ఇచ్చారు. అభిమానులు, జట్టు సభ్యులు, సహోద్యోగుల గౌరవం, ప్రేమకు రస్సెల్ తన కృతజ్ఞతలు తెలిపారు.

# చరిత్ర సృష్టించిన 19 ఏళ్ల దివ్య దేశ్‌ముఖ్



భారత యువ చెస్ క్రీడాకారిణి దివ్య దేశ్‌ముఖ్ ఫిడే మహిళల ప్రపంచ కప్ ఫైనల్‌కు చేరుకుని చరిత్ర సృష్టించింది. ఆమె సెమీఫైనల్ మ్యాచ్‌లో మాజీ ప్రపంచ ఛాంపియన్ తాన్ ఝోంగీని 1.5-0.5 తేడాతో ఓడించింది. ఈ టోర్నమెంట్ చరిత్రలో ఫైనల్‌కు చేరిన మొదటి భారతీయ మహిళగా దివ్య దేశ్‌ముఖ్ చరిత్ర సృష్టించింది. ఈ విజయంతో ఆమె తన మొదటి గ్రాండ్ మాస్టర్ నార్మ్‌ను కూడా సాధించింది. 19 ఏళ్ల దివ్య తెల్లపావులతో అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. దీంతో పాటు ఆమె 2026 మహిళల క్యాండిడేట్స్ చెస్ టోర్నమెంట్‌లో తన స్థానాన్ని ఖాయం చేసుకుంది. ప్రపంచ నంబర్ 18 అయిన దివ్య మొదటి సెమీఫైనల్‌లో నల్లపావులతో ఆడి డ్రా చేసుకుంది. రెండో గేమ్‌లో ఆమెకు తెల్లపావులతో ఆడటం ప్రయోజనకరంగా మారింది. ఆమె మిడ్ గేమ్‌లో తాన్ ఝోంగీ చేసిన తప్పులను సొమ్ముగా మార్చుకుంది. దివ్య తన నైపుణ్యాన్ని విజయంగా మార్చుకుంది. ఈ గెలుపు భారత మహిళా చెస్‌కు గొప్ప విజయం.ఇదిలా ఉండగా.. గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి రెండో సెమీఫైనల్ చైనాకు చెందిన లీ టింగీతో డ్రా అయింది. ఇప్పుడు ఆమె టై-బ్రేక్ ఆడవలసి ఉంటుంది. హంపికి తెల్లపావులు ఉన్నప్పటికీ, ఆమె లీ టింగ్జీ బలమైన రక్షణను ఛేదించలేకపోయింది. ఇప్పుడు ఈ ఇద్దరు క్రీడాకారిణులు గురువారం రాపిడ్, బ్లిట్జ్ టై-బ్రేక్ గేమ్స్ ఆడతారు. దీని ద్వారా ఫైనల్‌లో రెండో స్థానం ఎవరికి లభిస్తుందో తెలుస్తుంది.ఈ టోర్నమెంట్ సెమీఫైనల్స్‌లో ఇద్దరు భారతీయ క్రీడాకారిణులు ఉన్నారు. దివ్య దేశ్‌ముఖ్ ఫైనల్‌కు చేరుకునే క్రమంలో అనేక గొప్ప క్రీడాకారిణులు ఓడించింది. దివ్య నిర్భయంగా, దూకుడుగా చెస్ ఆడింది. తాన్ ఝోంగీ తన బలమైన ఆటతీరుకు ప్రసిద్ధి చెందింది. దివ్య ఆమెను ఓడించి మహిళా చెస్‌లో తాను ఒక కొత్త స్టార్ అని నిరూపించుకుంది.

# మళ్లీ ఎప్పుడూ ఇలాంటి రిస్కీ షాట్స్ ఆడకు

**- పంత్‌కు రికీ పాంటింగ్ విలువైన సలహా**



ఇంగ్లండ్‌తో నాలుగో టెస్ట్‌లో రివర్స్ స్వీప్ షాట్ ఆడబోయి తీవ్రంగా గాయపడిన టీమిండియా స్టార్ వికెట్ కీపర్ రిషభ్ పంత్‌కు ఆస్ట్రేలియా దిగ్గజ బ్యాటర్ రికీ పాంటింగ్ విలువైన సలహా ఇచ్చాడు. మళ్లీ ఎప్పుడూ ఇలాంటి రిస్కీ షాట్స్ ఆడవద్దని సూచించాడు. మాంచెస్టర్ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో పంత్ తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో రిషభ్ పంత్ రివర్స్ స్వీప్ ఆడే ప్రయత్నం చేయగా.. బంతి నేరుగా అతని కుడి పాదానికి బలంగా తాకింది. దాంతో తీవ్ర గాయమై రక్త స్రావమైంది.రిషభ్ పంత్ గాయంపై స్పందించిన రికీ పాంటింగ్.. ఫ్రాక్చర్ కావద్దని కోరుకున్నాడు. పంత్ దూరమైతే టీమిండియా తీరని నష్టమని చెప్పాడు. 'నేల మీద పాదం పెట్టేందుకు రిషభ్ పంత్ అల్లాడిపోయాడు. గోల్ఫ్ కార్ట్ వచ్చేవరకూ దాదాపు ఆరు నిమిషాల పాటు చాలా ఇబ్బందిపడ్డాడు. బంతి తగిలిన వెంటనే అతని పాదం వాచిపోయింది. ఈ వాపే ఆందోళనకు గురిచేస్తోంది. పాదం ఎముక ఏమైనా విరిగిందా అనే సందేహం కలుగుతోంది.విరగడం లేదా ఫ్రాక్చర్ అయితే మాత్రం పంత్ ఈ మ్యాచ్‌కు దూరమైనట్లే. అలాకాకుండా ఉంటే మాత్రం పంత్‌ను వైద్య సిబ్బంది బ్యాటింగ్‌కు రెడీ చేస్తోంది. మళ్లీ ఎప్పుడూ ఇలాంటి రిస్కీ రివర్స్ స్వీప్ షాట్లను పంత్ ఆడడని ఆశిస్తున్నా. మ్యాచ్ పరిస్థితిని గమనిస్తే శార్దూల్ ఠాకూర్ మెరుగ్గానే బ్యాటింగ్ చేశాడు. కానీ పంత్ ఆడిన విధానం.. అతను తీసుకొచ్చే జోష్ టీమిండియాకు చాలా అవసరం. పంత్ క్రీజులో ఉంటే ప్రత్యర్థి ఆటగాళ్లపై ఒత్తిడి ఉంటుంది. భారత అభిమానులంతా పంత్ గాయం తీవ్రమైంది కాకూడదని కోరుకోవాలి. అతను దూరమైతే టీమిండియాకు తీవ్ర నష్టం జరుగుతుంది.'అని రికీ పాంటింగ్ చెప్పుకొచ్చాడు. అయితే స్కానింగ్‌లో రిషభ్ పంత్ కుడి కాలి చిటికెన వేలుకు ఫ్రాక్చర్ అయినట్లు తేలింది. దాంతో వైద్యులు అతనికి 6 వారాలా విశ్రాంతి తీసుకోవాలని చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే పంత్ గాయంపై బీసీసీఐ ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

# పవన్ వీరవిహారం హరిహరవీరమల్లు




## ఆకట్టుకున్న పవన్ నటన

పవన్‌కల్యాణ్ సినిమా అంటే అభిమానులకే కాదు, బాక్సాఫీస్‌కూ అదో పెద్ద పండగే.సుదీర్ఘ విరామం తర్వాత పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా 'హరి హర వీరమల్లు' విడుదలయ్యింది. పవన్ కెరీర్‌లో నటిస్తున్న తొలి పీరియాడిక్ మూవీ కావడం, ఏపీ డిప్యూటీ- సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. పైగా పవన్ స్వయంగా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనడంతో ఆ అంచనాలు పెరిగాయి. 16వ శతాబ్దంలో మొదలయ్యే కథ ఇది. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు ఢిల్లీ పీఠంపై కూర్చొని ఎన్నెన్నో దురాగతాలకి పాల్పడుతూ పాలన కొనసాగిస్తుంటాడు. మత మార్పిడి కోసం దేశ ప్రజలని బలవంతం చేస్తుంటాడు. అందుకు ఒప్పుకోకుండా హిందువులుగానే జీవించేవాళ్ల నుంచి జిజియా పన్ను వసూలు చేస్తుంటాడు. మరోపక్క ప్రజలు ఆకలితో అలమటిస్తున్నా, వాళ్లని పట్టించు కోకుండా దేశ సంపదని తెల్లదొరలు దోచుకెళ్తుంటారు. వాళ్లకు అనుకూలంగా కొద్దిమంది రాజులు, వాళ్ల అనుచరులు పనిచేస్తూ ఉంటారు. వాళ్లందరికీ వీర మల్లు (పవన్ కల్యాణ్) అంటే హడల్. పెద్దవాళ్ల దగ్గరున్న సంపదని దోపిడీ చేసి పేదలకి పంచిపెడుతుంటాడు. బందరు నుంచి హైదరాబాద్ నవాబ్ కుతుబ్ షాహీ దగ్గరకు తీసుకెళుతున్న వజ్రాలపై కన్నేస్తాడు వీరమల్లు. తన బలగంతో చార్మినార్ వరకూ వచ్చి మరీ వజ్రాల్ని కాజేస్తాడు. అతని వీరత్వం గురించి తెలుసుకున్న కుతుబ్ షాహీ దిల్లీలో ఔరంగజేబు సింహాసనం పై ఉన్న కోహినూర్ వజ్రాన్ని తీసుకొచ్చే బాధ్యతని అతడికి అప్పజెబుతాడు. ఏ కారణాలతో అందుకు వీరమల్లు ఒప్పుకున్నాడు?హైదరాబాద్ నుంచి దిల్లీకి వెళ్లే క్రమంలో ఆయనకి ఎదురైన పరిస్థితులు ఎలాంటివి అన్నదే సినిమా కథ. మొత్తంగా ఈ మూవీలో పవన్ వీరవిహారం చేశాడనే చెప్పాలి. ఈ కథలో పంచమి (నిధి అగర్వాల్) ఎవరు ఆమెకీ వీరమల్లుకూ సంబంధం ఏమిటి. శత్రుదుర్భేధ్యమైన ఔరంగజేబు సామ్రాజ్యంలోకి వీరమల్లు ఎలా వెళ్లాడనేది చిత్ర కథ. చారిత్రాత్మక నేపథ్యం కారణంగా ఈ కథకి అలాంటి ఇబ్బందేమీ కలగలేదు. ఇప్పుడు ఎక్కువగా మాట్లాడుకుంటున్న సనాతన ధర్మం నేపథ్యాన్ని ఇందులో బలంగా స్పృశించారు. రాబిన్‌హుడ్ తరహా కథానాయకుడి పాత్రతోనూ, అభిమానుల్లో పూనకాలు తెప్పించే ఎలివేషన్స్‌తోనూ... ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయ్యే స్వధర్మం నేపథ్యంతోనూ తెరకెక్కడం ఈ సినిమాకి కలిసొచ్చాయి. కథానాయకుడు కోహినూర్ కోసం దిల్లీకి వెళ్లే క్రమంలో ఎదురయ్యే పరిస్థితులే ఇందులో కీలకం. వీరమల్లు పాత్రకు పవన్ జీవం పోశాడనే చెప్పాలి. ప్రథమార్ధంలో యాక్షన్ సీక్వెన్స్, పాటలు సినిమాకి ప్రధాన ఆకర్షణ. ముఖ్యంగా పోర్ట్‌లో ఫైట్, అందులో ఎలివేషన్స్ అభిమానులని మరింతగా అలరిస్తాయి. ఆ తర్వాత మల్లయోధులతో, కొనసాగింపుగా చార్మినార్ దగ్గర సాగే పోరాట సన్నివేశాలతోనూ, 'కొల్లగొట్టినాదిరో' పాటతోనూ ఫస్ట్ హాఫ్ సినిమా అంచనాలకి దీటు-గానే సాగుతుంది. విరామానికి ముందు కుతుబ్ షాహీ కోటలోని సన్నివేశాలు మరింతగా అలరించడంతోపాటు-, ద్వితీయార్ధంపై మరింతగా ఆసక్తిని రేకెత్తిస్తాయి. హరి హర వీర మల్లు పాత్రలో ఒదిగిపోయారు. వీరమల్లుగా ఆయన కనిపించిన విధానం, అందులో చూపించిన హీరోయిజం, ఆయన చేసిన యాక్షన్ సన్నివేశాలు సినిమాకి ప్రాణం పోశాయి. సుదీర్ఘకాలంపాటు-సినిమా సాగినా లుక్ పరంగా ఏమాత్రం వ్యత్యాసం కనిపించలేదు. క్రూరమృగాల నేపథ్యంలో వచ్చే సన్నివేశాల్లోనూ, సనాతన ధర్మం ఇతివృత్తంగా సాగే సన్నివేశాల్లో ఆయన భావజాలమే కనిపిస్తుంది. నిధి అగర్వాల్ పంచమి పాత్రలో ఆకట్టుకుంటుంది. కొల్లగొట్టినాదిరో, తార తార పాటల్లో మరింత అందంగా కనిపించింది. ఆమె లుక్‌లో కూడా తేడాలేమీ కనిపించలేదు. ఔరంగజేబు పాత్రలో బాబీ దేవోల్ కనిపించిన తీరు ఆకట్టుకుంటుంది. అయితే ప్రథమార్ధంలో కనిపించినంత బలంగా ద్వితీయార్ధంలో ఆ పాత్రని చూపించలేకపోయారు. దివంగత నటుడు కోట శ్రీనివాసరావు చిన్న పాత్రలో మెరుస్తారు. మురళీశర్మ, సచిన్ ఖేడ్కర్, సత్యరాజ్ తదితరులు అలవా-టైన పాత్రల్లో కనిపిస్తారు. సునీల్, నాజర్, సుబ్బరాజు, అయ్యప్ప శర్మ, కబీర్ దుహాన్ సింగ్ తదితరులు పవన్‌కల్యాణ్ జట్టుగా కనిపిస్తారు. అనసూయ, పూజిత పొన్నాడ ఓ పాటలో సందడి చేస్తారు. సాంకేతిక విభాగాల్లో కీరవాణి సంగీతం ప్రధానం. నేపథ్య సంగీతంతో సినిమాకి ప్రాణం పోశారు. సంగీతంతోనే హీరోయిజాన్ని పతాక స్థాయిలో నిలబెట్టారు. 'జనం మెచ్చే సైనికుడు అవుతాడు... జనసైనికుడు అవుతాడు', 'పాలించేవారి పాదాలే కాదు, తల కూడా కనిపించాలి' అంటూ పవన్ రాజకీయ జీవితం, ఆయన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించేలా ఇందులో మాటలు రాశారు సాయిమాధవ్ బుర్రా అండ్ కో. మొత్తంగా పవన్ అభిమానులు కోరుకున్న విధంగా చిత్రం ఉందనడంలో సందేహం లేదు.

# చిన్న సినిమా సైయారా ...పెద్ద విజయం



బాలీవుడ్‌లో చిన్న సినిమాగా విడుదలై రికార్డులు సృష్టిస్తుంది సైయారా చిత్రం. ప్రేక్షకుల అంచనాలకు మించి ఈ చిత్రం వారం రోజుల్లోనే ఏకంగా రూ.150 కోట్ల భారీ వసూళ్లను రాబట్టి బాక్సాఫీస్ వద్ద సంచలనం క్రియేట్ చేస్తుంది. సాధారణంగా భారీ బడ్జెట్‌తో, పెద్ద స్టార్లతో తెరకెక్కే చిత్రాలు మాత్రమే ఈ స్థాయిలో వసూళ్లను సాధిస్తుంటాయి. అయితే, 'సైయారా' చిత్రం కంటెంట్ బలంగా ఉంటే చిన్న చిత్రాలు కూడా పెద్ద విజయాలను నమోదు చేయగలవని మరోసారి నిరూపించింది. ఆషికి 2, ఎక్ విలన్, ఆవరాపన్, వంటి చిత్రాలతో బ్లాక్ బస్టర్‌లు అందుకున్న దర్శకుడు మోహిత్ సూరి ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. ఈ చిత్రంతో ఆహాన్ పాండే, అనిత్ పడ్డా బాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చారు. లవ్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం ఎటు-వంటి మౌత్‌టాక్ లేకుండా బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. తొలిరోజే రూ.21 కోట్ల వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రెండో రోజు రూ.24 కోట్లు-, మూడో రోజు రూ.35 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఇక ఈ చిత్రం విడుదలైన ఆరు రోజులకే రూ.150 కోట్ల వసూళ్లను సాధించినట్లు- చిత్రబృందం ప్రకటించింది. దీంతో చాలా రోజుల తర్వాత బాలీవుడ్‌కి మంచి హిట్ వచ్చిందని అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు 'సైయారా' టీ-మ్ ఈ అనూహ్య విజయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తోంది.


# లాజిక్ లేకుండా పాత్రలు ఎంచుకోను

## పుష్ప ఫేమ్ ఫహాద్ ఫాజిల్



డిఫరెంట్ క్యారెక్షలు ఎంచుకుంటు-.. వరుస విజయాలతో తనదైన ముద్ర వేసుకున్న మలయాళ నటుడు ఫహాద్ ఫాజిల్. 'పుష్ప' మూవీతో తెలుగు ప్రేక్షకులో కూడా తిరుగులేని గుర్తింపు సంపాదించుకున్నారు. ఇక ఇప్పుడు వడివేలుతో కలిసి నటించిన కామెడీ థ్రిల్లర్ 'మారీశన్' చిత్రంతో ప్రేక్షకులను పలకరించనున్నారు. జూలై 25న విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఫహాద్ ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన పాత్రల ఎంపిక వెనక గల ఆలోచనల గురించి చెబుతూ.. 'ఏ పాత్ర అయినా లాజిక్ లేకుండా ఎంచుకోను. గతేడాది విడుదలైన 'వేట్టయన్' సినిమాలో నేను తొలుత ఎ÷-లాన్ చేసిన క్యారెక్టర్ కాకుండా, స్వయంగా 'ప్యాట్రిక్ అలియాస్ బ్యాటరీ' అనే పాత్రను ఎంపిక చేసుకున్న. ఆ నిర్ణయం వల్ల దర్శకుడు టి.జె. జ్ఞానవేల్ స్క్రిప్ట్‌లో కొన్ని మార్పులు చేశారు. మనకు గుర్తింపు రావాలంటే పాత్ర ఎంపికలో లాజిక్ చాలా ఇంపార్టెంట్. ఇక వ్యక్తిగతంగా చెప్పాలి అంటే నేను సోషల్ మీడియా కు పూర్తిగా దూరం.

# నటుడు రాజీవ్ కనకాలకు రాచకొండ పోలీసుల నోటీసులు



నటుడు రాజీవ్ కనకాల భూ లావాదేవీ వివాదంలో ఇరుక్కున్నారు. ఈ వ్యవహారంలో రాచకొండ పోలీసులు ఆయనకు నోటీసులు ఇచ్చారు. మరోవైపు అదే కేసులో సినీ నిర్మాత విజయ్ చౌదరిపై హయత్‌నగర్ పీఎస్‌లో కేసు నమోదైంది. పూర్తి వివరాలలోకి వెళితే ... హైదరాబాద్ శివారులోని పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ, పసుమాముల రెవెన్యూ పరిధిలోని సర్వే నెం. 421 వెంచర్‌లో రాజీవ్ కనకాలకు ఓ ఫ్లాట్ ఉంది. ఈ ఫ్లాట్‌ను ఆయన కొన్ని నెలల క్రితం విజయ్ చౌదరికి విక్రయించారు. అధికారిక రిజిస్ట్రేషన్ కూడా జరిగినట్లు తెలుస్తోంది.అయితే, విజయ్ చౌదరి అదే ఫ్లాట్‌ను ఎల్బీనగర్‌కు చెందిన శ్రవణ్ రెడ్డి అనే వ్యక్తికి రూ. 70 లక్షలకు విక్రయించారు. కానీ, ఆ తర్వాత అసలు సమస్య మొదలైంది. ఇటీవల శ్రవణ్ రెడ్డి తన ఫ్లాట్‌ను పరిశీలించేందుకు వెళ్లినప్పుడు, సదరు ఫ్లాట్ ఎక్కడా కనిపించకపోవడం, ఆ స్థలంలో ఆనవాళ్లు లేకపోవడం గమనించారు. తనను నకిలీ స్థలంతో మోసగించారన్న అనుమానంతో విజయ్ చౌదరిని సంప్రదించారు. అయితే, దీనిపై వివాదం నడుస్తోందని, ఏదైనా ఉంటే కూర్చొని మాట్లాడుకుందామని చెప్పి తప్పించుకున్నాడని సమాచారం. గట్టిగా అడిగితే అంతు చూస్తానని బెదిరించినట్లు శ్రవణ్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో పోలీసులు విజయ్ చౌదరిపై కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా ముందుగా స్థలాన్ని విక్రయించిన రాజీవ్ కనకాల పాత్రను పరిశీలించేందుకు ఆయనకు నోటీసులు జారీ చేశారు. ఈ ఫ్లాట్ లావాదేవీలో రాజీవ్ పాత్రపై స్పష్టత రావాల్సి ఉంది.

# టైగర్ డాన్స్ కు హృతిక్ సైతం ఫిదా!



బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్..టాలీవుడ్ స్టార్ ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో ఆయాన్ ముఖర్జీ దర్శకత్వంలో %-%వార్ 2%-% తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే టాకీ పూర్తి చేసుకుంది. ప్రస్తుతం తారక్-హృతిక్ మధ్య ఓ పాట చిత్రీకరిస్తున్నారు. ఈ పాట ఎలా ఉంటుందో? అంచనాలు ఇప్పటికే పీక్స్ కు చేరాయి. నాటు నాటు రేంజ్ లో ఇద్దరు పోటీ పడే పాటగా హైలైట్ అవుతుంది. ఈపాట కోసం ఇద్దరు కలిసి రిహార్సల్స్ చేసారు. తాజాగా ఈ పాటకు సంబంధించిన పీడ్ బ్యాక్ బయటకు వస్తోంది. ఈ పాటలో తారక్ డాన్స్ చూసి హృతిక్ ప్రశంసించకుండా ఉండలేకపోయాడుట. తారక్ డాన్స్ మూవ్ మెంట్స్ చూసి హృతిక్ కూడా ఫిదా అయ్యాడుట. ఆన్ సెట్స్ లో ఈ పాటను లైవ్ లో వీక్షించిన వారు ఓ అగ్ని గా పేర్కొంటున్నారు. ఇద్దరి మధ్య డాన్స్ పోరు అగ్ని వర్షం కురిసినట్లే ఉందిట. ఇద్దరు ఎంతో పోటా పోటీగా కలిసి పని చేసినట్లు చెబుతున్నారు. ఎన్టీఆర్ ఎనర్జీ , గ్రేస్ ,పవర్-ప్యాక్డ్ డ్యాన్స్ స్టెప్స్ తో వావ్ అనిపించేలా చేసాడంటున్నారు. హృతిక్ లాంటి డాన్సు దిగ్గజంతోనే ప్రశంస అంటే చిన్న విషయమా? సెట్‌లో ఎన్టీఆర్‌ను ప్రశంసిస్తూ, అతని కదలికలు అద్భుతంగా ఉన్నాయని హృతిక్ అన్నాడుట. అభిమానులకు ఈ పాట గొప్ప విజువల్ ట్రీట్ గా నిలుస్తుందంటున్నారు. ఇప్పటికే ఈ పాట చిత్రీకరణ కూడా పూర్తయింది. దాదాపు వారం రోజుల పాటు చిత్రీకరించారు. ఈ పాట కోసం యశ్ రాజ్ స్టూడియోలో ప్రత్యేకంగా కోట్లాది రూపాయలు వెచ్చించి భారీ సెట్ వేసారు. అందులోనే పాట చిత్రీకరించారు. ఇందులో తారక్ విలన్ పాత్ర పోషిస్తున్నాడు. హీరో పాత్రకు ధీటుగా ఈ రోల్ ఉంటుంది. ఇద్దరి మధ్య దెబ్బలాట హైలైట్ గా ఉంటుందని నిర్మాత నాగవంశీ రివీల్ చేసిన సంగతి తెలిసిందే. ఆ సీన్ చూసే సినిమా రైట్స్ తాను తీసుకున్నట్లు రివీల్ చేసారు. భారీ ఎత్తున సినిమా ఆగస్టులో రిలీజ్ అవుతుంది. ఆగస్టు తొలివారం నుంచే ప్రచారం పనులు మొదలవుతాయి.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656